WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 24, 2024 | సంపుటి - 20 | సంచిక 164 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# ఘోర ప్రమాదం

## యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత

### ఓఆర్ఆర్‌పై రెయిలింగ్‌ను ఢీకొన్న కారు

- వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెన్నాడిన మృత్యువు
- సిఎం రేవంత్, మాజీ సిఎం కెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి
- ఎమ్మెల్యే కారు ప్రమాదంపై అనుమానాలు
- లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- ప్రభుత్వ లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు
- మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

లాస్య ఫైల్ ఫోటో



మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ యువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది. కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమేశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీయలేదు. నీవెంటే నేను అంటూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు.



హైదరాబాద్,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని పటాన్‌చెరు ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. నల్గొండలో భారాస బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. తరువాయి 2లో..

## మా సినిమాకు పిల్లా బచ్చాలు రావద్దు

ఏ దర్శకనిర్మాత అయినా.. తమ సినిమా అందరూ చూడాలని కోరుకుంటారు. కానీ.. ఈ దర్శకనిర్మాతలు ముందే వార్నింగ్ ఇస్తున్నారు. కారణం.. ఈ సినిమాకు వచ్చిన సెన్సార్ సర్టిఫికేట్ అలాంటిది మరి. తమ సినిమాకి ఎ సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ వెరైటీగా రియాక్ట్ అయ్యింది.



మరిన్ని సినీ ముచ్చట్లు సినిమా పేజీలో

## రవిచంద్రన్ అశ్విన్ సరికొత్త రికార్డు!

టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 100 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. రాంచీ వేదికగా భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో యాష్ ఈ ఘనత సాధించాడు.



మరిన్ని క్రీడా వార్తలు స్పోర్ట్స్ పేజీలో



# ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు

## మేడారం జాతరపై కేంద్రం వివక్ష

### కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి

- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు
- 27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు
- మాది ప్రజాప్రభుత్వం..ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు
- మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్


**కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క` సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోక పోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు.**

ములుగు,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క` సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడిరచారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తరువాయి 2లో..

# జిఎస్టీతో కుదేలవుతున్న జనం

- భారం తగ్గించడంలో కేంద్రం విఫలం
- ప్రాంతీయ పార్టీలకు పొగ పెడుతున్న మోడీ



**పెట్రోల్ ధరలు పెరగడం... జిఎస్టీ స్లాబులు పెరగడం లాంటివి భారంగా మారిన చర్చించడం లేదు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీసి రాజకీయంగా లబ్దిపొందాలన్న దురాలోచనలో కేంద్రం ఉన్నట్లు కనపడుతోందని విపక్ష కాంగ్రెస్ విమర్శిస్తోంది. బయటకు కనిపించకున్నా ఆర్థికంగా అనేక రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):

ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఫలితాలు బిజెపికి అనుకూలంగా ఉన్న వేళ రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఢోకా లేదన్న ధీమాలో బిజెపి ఉంది. అందుకే సామాన్యుల బాధలు పట్టడం లేదు. సమస్యలు చర్చించడం లేదు. తమ అనుకున్న రీతిలో రాష్ట్రాలను ఊబిలోకి దించి విద్యుత్, ఆర్థిక సంస్కరణలను అమలు చేయాలన్న ప్రణాళిక వేస్తున్నారు. మోడీ దృష్టిలో ఎంత మేరకు ఆదాయం రాబట్టామనే లెక్కలు వేసుకుంటున్నారు. జిఎస్టీ ఆదాయాన్ని విజయంగా చూస్తున్నారు. దీంతో ప్రజలు పడుతున్న బాధలు కనిపించడం లేదు. అయితే దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వాల కాలం నుంచే మొదలయ్యింది. యూపిఎ హయాంలో జిఎస్టీ తీసుకుని రావాలన్న నిర్ణయాన్ని ఆనాడు ప్రస్తుత బిజెపి పాలకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న మోడీ కూడా గుజరాత్ సిఎం హోదాలో తీవ్రంగా వ్యతిరేకించారు. తరువాయి 2లో..




# ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

## పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న అధికారుల బృందం

### 13 వరకు కొనసాగనున్న అధికారుల పర్యటన

### ఆ తరవాతే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఛాన్స్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లలో కేంద్ర ఎన్నికల సంఘం బిజీగా ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తున్నారు. ఆయా చోట్ల ఎన్నికలు నిర్వహించేందుకు పరిస్థితులను అంచనా వేస్తున్నా రు. తగువిధంగగా సూచనలు చేస్తు న్నారు. పలువురు అధికారులను బదిలీ చయిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో అధికారులు పర్యటిస్తున్నారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ , జమ్ము కశ్మీర్‌లో పర్యటిస్తారు. అన్ని రాష్ట్రాల్లో అధికారుల పర్యటన మార్చి 13వ తేదీ లోపు ముగియనుంది. 13వ తేదీ తర్వాత ఏ క్షణమైన లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మొహరింపు, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకోవాలని కేంద్ర అధికారులు భావిస్తున్నారు. లోక్ సభ తరువాయి 2లో..



# మల్లు రవి సంచలన నిర్ణయం

## ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధికి రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం రేవంత్ రెడ్డికి మల్లురవి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తారా లేక ఆమోదించకుండానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా అనేది సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండనున్నది. తరువాయి 2లో..

# యువతను మద్యానికి బానిసలంటారా ?

## రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని మోడీ

వారణాసి, న్యూస్:

వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు.



వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తర ప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత తరువాయి 2లో..

# కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

చిన్నారుల్లో పోషకాహారలోపం నివారించేందుకు కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్‌ను తీసుకురావడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలివ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 02

# ఎన్నికలంటే చంద్రబాబు పారిపోతున్నారు

- మనం సిద్దం అంటే..భయపడుతున్నారు
- కుప్పంఓలనే పారిపోయే పరిస్థితి
- ప్రకాశం పర్యటనలో సిఎం జగన్ ఎద్దేవా

# కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి



## బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదు

## విజయసంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి

మంచిర్యాల,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. కెసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర లో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తరువాయి 2లో..

# ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

## కేసులో ఇదితురాలిగా ఎమ్మెల్సీ కవిత

## 26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి23(నినాదం న్యూస్):

ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢల్లీసీఎం కేజ్రీవాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. తరువాయి 2లో..



# ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

గత ఏడాది డిసెంబర్‌లో సికింద్రాబాద్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన లాస్య లిఫ్టులో ఇరుక్కుపోయిన సంగతి తెలిపిందే. ఓవర్‌లోడ్ కారణంగా లిఫ్ట్ కిందకి పడిపోవడంతో అందులో చిక్కుకుపోయారు. ఇలా వరుస ప్రమాదాలు వెన్నాడినా బతికిబయటపడ్డారు. చివరకు జరిగిన ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకోలేక పోయారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్‌లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2016లో సాయన్నతోపాటు భారాసలో చేరారు. 2016`20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భాజపా అభ్యర్థిపై 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అంతలోనే ఆమె మృత్యు ఒడిని చేరడం అందరినీ కలచివేసింది. ఈ ఘటనతో బిఆర్ఎస్ సమా అధికార, విపక్ష బిజెపి నేతలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నందిత తండ్రి సాయన్నతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లాస్య నందిత మృతిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందారని.. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున ఓఆర్ఆర్ వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, ఆమెను ఇటీవల కాలంలో వరుస ప్రమాదాలు వెంటాడాయి. 2 ప్రమాదాల్లో ఆమె బయటపడినా.. మూడోసారి ప్రమాదంలో మృత్యువు కబళించింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం 2023, డిసెంబర్ 24న బోయిన్పల్లి వద్ద ఆమె లిఫ్ట్ లో చిక్కుకున్నారు. అక్కడ వీఆర్ ఆస్పత్రి వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన అనంతరం లిఫ్ట్ లో కిందకు దిగుతుండగా అందులో చిక్కుకున్నారు. చాలామంది లిఫ్ట్ లోకి వెళ్లడంతో కొద్దిసేపటికి డోర్ తెరుచుకోలేదు. దీంతో లాస్య నందితతో పాటు పలువురు దాదాపు 3 గంటలు అందులోనే చిక్కుకుని ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది లిఫ్ట్ డోర్ బద్దలు కొట్టి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 13న నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో లాస్య నందిత పాల్గొన్నారు. సభ అనంతరం తిరిగి హైదరాబాద్ వస్తుండగా నార్కట్పల్లి సమీపంలోని చర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. అదే వేగంతో వెళ్లి ట్రాఫిక్ నియంత్రిస్తున్న హోంగార్డులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే తలకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఓ హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో హోంగార్డుకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె సోదరి, ఇద్దరు గన్ మెన్లు ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న లాస్య నందిత తన సోదరితో కలిసి మరో కారులో హైదరాబాద్ చేరుకున్నారు. నల్గొండ ప్రమాదం జరిగిన 10 రోజుల తర్వాత శుక్రవారం లాస్య నందితను మరో కారు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడిరది. గత ప్రమాదం తర్వాత ఆమె కొత్త కారు కొన్నట్లు సమాచారం. గురువారం సదాశివపేటలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన లాస్య నందిత తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారు జామున పటాన్ చెరు ఓఆర్ఆర్ సమీపంలో రెయిలింగ్ ను ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఆమె పీఏ, డ్రైవర్ అయిన ఆకాశ్ తీవ్రంగా గాయపడగా.. అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిద్రమత్తు, అతి వేగమే కారు ప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. 1987లో హైదరాబాద్ లో ఆమె జన్మించారు. కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేశారు. గతేడాది, ఫిబ్రవరి 19న లాస్య నందిత తండ్రి సాయన్న మృతి చెందారు. అనంతరం ఈ టికెట్ కోసం స్థానిక నేతలు కొందరు గట్టిగా ప్రయత్నించినా.. మాజీ సీఎం కేసీఆర్ సాయన్న కుమార్తె నందితపైనే నమ్మకం ఉంచారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆమె బీఆర్ఎస్ తరఫున కంటోన్మెంట్ నుంచి పోటీ చేసి.. బిజెపి అభ్యర్థిపై 17,169 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తె మృతితో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో విషాదం నెలకొంది.



### ఎమ్మెల్యే కారు ప్రమాదంపై అనుమానాలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం దుర్మరణం పాలైన ఘటన తెలంగాణలో సంచలనం రేపుతోంది. తెల్లవారు జామునే కావడంతో ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న పూర్తి విషయాలైతే తెలియడం లేదు. కారును పూర్తిగా పరిశీలించి పోలీసులు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ కేసులో ట్విస్ట్ ఒకటి వెలుగు చూసింది. ఇప్పటి వరకూ కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొనడంతో ఇంత ఘోర ప్రమాదం జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా కారును పరిశీలించిన పోలీసులు కేవలం రెయిలింగ్‌ను ఢీకొనడం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరగలేదన్న అంచనా కు వచ్చారు. రెయిలింగ్‌తో పాటు ముందున్న లారీని సైతం లాస్య నందిత కారు ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. కారు బ్యానెట్ పైభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుకు ఎడమ వైపు ఉన్న ముందు చక్రం సైతం పూర్తిగా ధ్వంసమైంది. మీటర్ బోర్డ్ 100 కిలోమీటర్ల స్పీడ్ వద్ద స్ట్రక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. నందిత కారు బ్యానెట్ పై భాగంలో అంటుకొని ఉన్న ఇసుక క్లూస్‌ను పోలీసులు సేకరించారు. ఔటర్ రింగ్ రోడ్డు రెయిలింగ్‌ను ఢీ కొడితే ఈ స్థాయిలో ప్రమాదం జరగక పోవచ్చని నిపుణులు అంటున్నారు.

### ప్రభుత్వ లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. లాస్య నందిత మృతి బాధాకరమని మంత్రి చెప్పారు. ప్రమాద సమయంలో ఆమె సీట్ బెల్ట్ పెట్టుకోలేదని పోలీసులు చెప్పారని వెల్లడించారు. లాస్య నందిత మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తిచేశారు. అనంతరం కార్ఖానాలోని నివాసానికి ఆమె పార్థివదేహాన్ని తరలించారు. ఈస్ట్ మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో లాస్య నివాసానికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీగా చేరుకుంటున్నారు.

## ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏఐ సేవలను వినియోగిస్తారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారంపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దృష్టిసారించారు. ఆ సమాచారం తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఉంటే ఆ కంటెంట్ వెంటనే తొలగిస్తారని పేర్కొన్నారు. పార్టీ లేదంటే అభ్యర్థి నిబంధలను ఉల్లంఘిస్తే వారి అకౌంట్లను సస్పెండ్ చేయాలని, లేదంటే ఖాతా బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ఎలాట్‌ఫామ్‌లను కోరతామని తేల్చిచెప్పారు. తప్పుడు సమాచారంపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. సున్నిత ప్రాంతాల్లో ఆ సమాచారం ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఆ వార్త నిజమో, అబద్ధమో ఫ్యాక్ట్ చెక్ చేసి ప్రజలకు తెలియజేస్తామని స్పష్టం చేశారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

**మొదటిపేజీ తరువాయి**

ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢల్లీలిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండిరగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

## జిఎస్టీతో కుదేలవుతున్న జనం

**మొదటిపేజీ తరువాయి**

ఇది రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, ప్రజలపై భారం పడుతుందని వాదించారు. కానీ తాను ప్రధాని అయ్యాక దీనిని బలవంతంగా ప్రజలపై రుద్దారు. ఇప్పుడు జిఎస్టీతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనుభవంలోకి వచ్చింది. ఒకేరకమైన పన్ను విధానంతో రకరకాల పన్నులు పోయి ఒకటే విధానం ఉంటుందని,సులభంగా కూడా ఉంటుందని ఆనాడు మోడీ వాదించారు. మోడీ వచ్చాక జిఎస్టీని పట్టుబట్టి అమలు చేయడంతో కేంద్రం పక్కా వ్యాపార ధోరణితో ప్రజల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తోంది. వివిధ దేశాలలో ఒకే రకమయిన పన్ను విధానం ఉండడం ప్రపంచీకరణకు అనుకూల వాతావరణాన్ని కలిగిస్తుందన్న భావనతో, పన్ను సంస్కరణలు మొదలయ్యాయి. కానీ అమెరికా వంటి దేశంలో కూడా జిఎస్టికి చుక్కెదురయింది. అక్కడ వారికి ఒకే విధానం కంటె, రాష్ట్రాల ప్రతిపత్తే ముఖ్యం అన్న విధాంలో ఉన్నారు. దీర్ఘకాలం జిఎస్టిపై జరిగిన చర్చలలో రాష్ట్రాల హక్కులకు హాని కలుగకుండా సంస్కరణను ఎట్లా సాధ్యం చేయాలన్న అంశంపై వాదోపవాదాలు జరిగాయి. కొత్త విధానంలోకి మారిన వెంటనే కలిగే నష్టానికి పరిహారం చెల్లిస్తామని కేంద్రం వాగ్దానం చేసింది. జిఎస్టి విధానం అమలు మొదలైన తరువాత, కరోనా ఇబ్బందుల కాలంలోనూ పన్ను వాటా ఆదాయం గణనీయంగా తగ్గిపోయిన సందర్భంలో పరిహారం ఇవ్వడానికి కేంద్రం ఎన్నో మెలికలు పెట్టింది. చివరకు కొంత ఇచ్చింది కానీ, ఇవ్వవలసినంత మాత్రం ఇవ్వలేదు. రాష్ట్రాలను ఇబ్బంది పెట్టడానికి ఆర్థిక కేటాయింపులను వాడడంలో ప్రస్తుత కేంద్రప్రభుత్వం రాజకీయ వ్యూహం చూపుతున్నది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రతిపక్ష రాష్ట్రాల విషయంలో నిధుల కేటాయింపులు, అనుమతుల విషయంలో పక్షపాతం చూపడం, దానికి ప్రతిస్పందనగానే ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవించడం జరిగింది. బిజెపి ప్రభుత్వం, తీవ్రజాతీయత సహాయంతో ప్రాంతీయ శక్తులను బలహీనపరచడానికి, రాష్ట్రాలను పరాధీనం చేయడానికి ప్రయత్నిస్తున్నదని వామపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే పరీక్ష, చివరకు ఒకే ఎన్నికల దాకా పరిస్థితి వెడుతున్నది. జిఎస్టి పరిహారం సందర్భంలో, తాము కోరుతున్న సంస్కరణలను అమలు చేయడాన్ని ఒక షరతుగా పెట్టడం చూశాం. మొత్తం ఆదాయం కేంద్రం నుంచి మాత్రమే రావలసి వస్తే, ఇక రాష్ట్రాలకు సొంత విధానాలు అంటూ ఏమీ మిగలవు. తాజాగా అలాంటి పరిస్థితులు కల్పిస్తున్నారు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం ద్వారా అక్కడ పాగా వేయాలన్నది మోడీ నేతృత్వంలోని బిజెపి ప్లాన్‌గా ఉంది. ప్రజల్లో ప్రాంతీయ పార్టీలను చులకన చేసి లేదా మరో రకంగా అధికారం కబ్జా చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్, లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు. జిఎస్టీ సవరణలు కోరినా పట్టించుకోవడం లేదు. అలాగే ఇటీవల చేనేతపైనా భారీగా జిఎస్టీ పెంచాలని చూశారు. అయితే రాష్ట్రాలు వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారు. జిఎస్టీ వల్ల కలుగుతున్న ఇబ్బందులను తర్కించి, చర్చించాలని ఆయా పార్టీలు కోరినా లాభం లేకుండా పోతోంది.

## యువతను మద్యానికి బానిసలంటారా ?

**మొదటిపేజీ తరువాయి**

మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండిరచారు. ’ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష. ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు.

## మల్లు రవి సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బూస్టప్‌తో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. దీనిలో భాగంగానే జిల్లాలో బాగా పట్టున్న అభ్యర్థిని నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బరిలో నిలపాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే మల్లు రవి రాజీనామా చేసినట్లు ఊహగానాలు వినిపిస్తున్నాయి. అయితే వారం క్రితమే రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వంశీచంద్ పేరును ప్రకటించగా, నాగర్ కర్నూలుకు మల్లు రవి పేరు దాదాపు ఖరారు అయినట్లేనని భావిస్తున్నారు.

## కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

**మొదటిపేజీ తరువాయి**



కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా.. తెలంగాణకు లాభం లేదని.. గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ను కూడా నమ్మొద్దని.. అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ (అనీనిణస।బబ) కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్‌లో జాతీయ జెండా రెపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిరదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాన మంత్రి కాలేదని విమర్శించారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ని గెలిపిస్తేనే హామీలు అమలు చేస్తామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులనెలా సమకూర్చుకుంటారో బయట పెట్టాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ఎన్నిక అవుతారని కిషన్ రెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 400లకు పైగా సీట్లను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు సైతం మోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

## ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు

**మొదటిపేజీ తరువాయి**



మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు. మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేమంటూ కిషన్ రెడ్డి ఆదివాసీలను అవమానించొద్దన్నారు. సీఎం కేసీఆర్ మేడారం సందర్శించుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకున్నారు. భవిష్యత్తులో మీకూ అదే పరిస్థితి వస్తుందని కిషన్ రెడ్డికి చెబుతున్నానని అన్నారు. కేంద్రం ఉత్తర, దక్షిణ భారతం అంటూ వివక్ష చూపడం మంచిది కాదు. దక్షిణ భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మేడారం జాతరకు గుర్తింపు ఉందన్న విషయం మరువరాదన్నారు. సమ్మక్క, సారలమ్మ నుంచి స్ఫూర్తి పొందాం. తండాలు, గూడేల్లోనూ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. ఆదివాసీల పక్షాన పోరాడి వారు నేలకొరిగారు. అందుకే వందల ఏళ్లయినా వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. గత పదేళ్లుగా పాలకుల నిరంకుశ ధోరణులపై కొట్లాడాం. తద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మాది ప్రజల అజెండా. మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్నే విధానాలుగా రూపొందించి పరిష్కారం కోసం పనిచేస్తామని రేవంత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీని కళ్లకు కట్టినట్టు చూపాం. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వ తప్పులను ప్రజల ముందు ఉంచాం. కేసీఆర్ అవినీతిపై సీబీఐకి ఇవ్వాలని భాజపా కోరుతోంది. పదేళ్లుగా కేంద్రంలో ఉన్నది భాజపా ప్రభుత్వమే. సీబీఐ, ఈడీ, ఐటీ.. భాజపా చేతుల్లో ఉన్నా కేసీఆర్‌పై ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేపట్టలేదు. గతంలో కేంద్రానికి ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదు. న్యాయ విచారణ నిర్ణయం తీసుకున్న తర్వాత భాజపా సీబీఐ విచారణ కోరుతోంది. త్వరలో విశ్రాంత హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరుపుతాం అని అన్నారు. భాజపా, భారాస మధ్య సమన్వయం, అవగాహన ఉంది. ఏడు సీట్లు కేసీఆర్, 10 సీట్లలో భాజపా ఎన్నికలకు వెళ్తున్నాయి. రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై త్వరలో శుభవార్త చెబుతాం. మార్చి 2న మరో 6 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. త్వరలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమించి.. జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరిస్తాం అని వెల్లడిరచారు. ఈనెల 27వ తేదీన మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క ` సారలమ్మ ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. జాతరకు 18 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వచ్చారని తెలిపారు. అప్పటి పాలకులతో కొట్లాడి అమరులయ్యారని అన్నారు. తాము కూడా అమ్మవార్లనే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ఎజెండాతో ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## లాస్యనందిత మృతిపై విచారణ జరపాలి: బండి

**హైదరాబాద్ :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు. యువ మహిళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడిరచారు. ఎమ్మెల్యే లాస్య మరణం రోడ్డు ప్రమాదం వల్లనే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని వెల్లడిరచారు.

## కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**

చిన్నారుల్లో పోషకాహారలోపం నివారించేందుకు కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్‌ను తీసుకురావడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలివ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పథకాలను సమీక్షించడంపై తమకున్న అధికారాలు పరిమితమని జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ చట్టం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అమలు చేస్తున్న స్కీమ్‌లకు ప్రత్యామ్నాయంగా మరో స్కీమ్ తీసుకురావాలని తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా, గతంలో కమ్యూనిటీ కిచెన్‌లు ఏర్పాటు చేసి పిల్లల్లోపోషకాహార లోపాన్ని, ఆకలి చావులను నివారించేందుకు అవసరమైన చర్చలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఆకలి, పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్ రూపొందించడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు అనున్ ధావన్, ఇషాన్ సింగ్, కునాజన్ సింగ్ ప్రజా పయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఆకలి, పోషకాహారలోపం కారణంగా రోజూ వందల సంఖ్యలో ఐదేళ్లలోపు పిల్లలు మరణిస్తున్నారని, ఈ పరిస్థితి పౌరులు జీవించే హక్కును ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఎన్నికలంటే చంద్రబాబు పారిపోతున్నారు

**ఒంగోలు :** మేం ఎన్నికలకు సిద్ధం అంటే..చంద్రబాబు పారిపోతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.



కుప్పంలోనే పోటీచేసే పరిస్థితి లేదని ఆయన సతీమణి భువనేశ్వరి అన్నట్లుగా వార్తలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికీ చంద్రబాబు సెంటు స్థలం ఇవ్వలేదని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కానీ, మనం మంచి చేస్తుంటే కోర్టులకు వెళ్లి రాక్షసుల్లా అడ్డుకున్నారు. పేదలకు మంచి జరగకుండా కోర్టులో 1191 కేసులు వేశారు. చంద్రబాబు కుట్రలను అధిగమించి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇప్పటికీ కూడా ఇళ్ల స్థలాలను అడ్డుకునేందుకు చంద్రబాబు కేసులు వేశారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి జగన్ ఒంగోలులో 21వేల మంది అక్కా చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అలాగే, ఒంగోలులో మంచి నీటి పథకం కూడా ప్రారంభించారు. రూ.231 కోట్ల విలువ చేసే భూమిని వారికి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం సిద్ధం అంటుంటే చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమంటున్నారు. కుప్పం నుంచే బైబై బాబు అంటున్నారు. చంద్రబాబును సమర్థించే వాళ్లు ఏపీలో లేని వాళ్లు మాత్రమే. చంద్రబాబు మాదిరి నాకు నాన్‌రెసిడెంట్స్ ఆంధ్రాస్ మద్దతు లేదు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండండి. చంద్రబాబు 650 హామీలిచ్చి 10 శాతం కూడా అమలు చేయలేదు. చంద్రబాబు నిసిగ్గుగా కొత్త మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు దారుణాలు ఎల్లో మీడియాకు కనిపించవు. మన ప్రభుత్వంపై ఆ పత్రికలు అబద్దాలు రాస్తున్నాయి. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా?. చంద్రబాబులాంటి వారితో రాజకీయాలు భ్రష్టు పట్టాయి. ఏం మంచి చేశాడో చెప్పుకునేందుకు చంద్రబాబుకు ఏమీ లేవు. ఇదే సమయంలో.. దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో పేదల బతుకులు మారాలని అడుగులు వేశాం. ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసం వేశామన్నారు. మన ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. మన ప్రభుత్వంలో పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. త ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించండని కోరారు. పేదలకు డీబీటీ ద్వారా రూ.2లక్షల 55వేల కోట్లు అందించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 75 శాతం లబ్ధి చేకూర్చాం. మన ప్రభుత్వంలో బలహీనవర్గాలకు నామినేటెడ్ పదవులు ఇచ్చాం. గతంలో పెత్తందారులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఇచ్చేవారు.

## సంపాదకీయం

# ఆర్థిక గడ్డు పరిస్థితులకు తోడు నిరుద్యోగం

దేశంలో ఆర్థిక గడ్డు పరిస్థితులను గట్టెక్కించే ప్రయత్నాలు సాగడం లేదు. రూపాయి విలువ క్రమంగా పడిపోతోంది. బంగారం, వెండి ధరలు సామాన్యులకు దూరంగా ఉన్నాయి. గృహనిర్మాణరంగం గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్న ధోరణి కొనసాగుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో మధ్యతరగతి వారు కనీసం ఓ ఫ్లాట్ కూడా కొనలేని దుస్థితి ఉంది. పెరుగుతున్న సిమెంట్, ఐరన్, ఇతర సామాగ్రిధరలకు తోడు బిల్డర్ల దోపిడీ కారణంగా ప్రజలకు గృహం అన్నది కలలా తయారయ్యింది. ఈ పరిస్థితులను అధ్యయనం చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారు. బియ్యం ధరలు నానాటికి పెరుగుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా బియ్యం ధరలు అదుపులోకి రావడం లేదు. గ్యాస్, ఇళ్లు ఇచ్చాం.. బాత్‌రూమ్‌లు కట్టించాం.. వికసిత భారత్ అంటూ ప్రకటనలతో ఊదరగొడుతున్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి నేతలు మోడీ జపం చేయడం తప్ప సమస్యలను అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వడం లేదు. ఇకపోతే ఉద్యోగాల కల్పన జరగడం లేదు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించే కార్యక్రమం చేయడం లేదు. ఐటి ఉద్యోగాలు ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంటోంది. స్వదేశంలోనూ, విదేశంలోనూ వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో తెలుస్తుంది. పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా...సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ చర్య సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. ఆయా దేశాల ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోవడం లేదు. ఇకపోతే ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులేనన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. ఇంత జరుగుతున్న మనదేశంలో పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదు. అధికారంలో ఉంటూ దోపిడీలకు పాల్పడుతున్నారు తప్ప అభివృద్ధి గురించి, ప్రజల గురించి ఆలోచించడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఉద్యోగాలు పోయిన వారికి వారు అండగా నిలుస్తారన్న ఆశా లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 965 కంపెనీలు 1.50లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాయి. 2023లో కూడా ఈ తొలగింపు పక్రియ కొనసాగింది. ఇప్పటికీ తొలగిస్తూనే ఉన్నారు. ఒక్కో నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే పక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టు కున్న టెకీల సంఖ్య 25 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లోనూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందరగోళంగా మారింది. దీనికితోడు హెచ్1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమయానికి గురిచేస్తున్నాయి. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు. ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. గుడ్డిలో మెల్లలాగా వీటిలో కొన్ని సంస్థలు ముందస్తు నోటీస్‌తో పాటు, కొంత మేరకు పరిహారం ఇస్తున్నాయి. మరి కొన్ని సంస్థలు అటువంటివేమి లేకుండానే లే ఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని అత్యవసర సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిపిస్తున్న పలు కంపెనీలు తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతున్నాయి. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇలాంటి వారికోసం ఏం చేయాలో మన ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, వీరికి భృతి కల్పించడంపై చర్యలు తీసుకోవాలి. ఇది కేంద్రం బాధ్యత మాత్రమే కాదు. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఉమ్మడిగా ఆలోచన చేయాలి. ఉద్యోగాలు వెతుక్కుంటూ వెళ్లి విదేశాల్లో స్థిరపడుతున్నారని భావిస్తున్న తరుణంలో ఇక్కడి వారికి తీరని మానసిక క్షోభను తెచ్చి పెడుతోంది. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం భరోసా ఇవ్వడం లేదు. ఆదుకుంటా మన్న ఉపశమన వాక్కులు కూడా రావడం లేదు. పెద్దసంఖ్యలో భారతీయ యువత విదేశాలలో రోడ్డున పడుతున్నా ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. దేశీయంగా కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు. విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు భరోసా కలిగించే చర్యలు చేపట్టాల్సిన పాలకులు కనీస చర్చ కూడా చేయడం లేదు. పార్లమెంటులో సమస్యలు చర్చించడం లేదు. ఈ సమయంలో ఓటర్లు రేపటి ఎన్నికల్లో పాలకులను నిలదీయాలి. ఇలాంటి సమస్యలపై చర్చ పెట్టాలి. గ్రామస్థాయిలో పార్టీల తీరును ఎండగట్టాలి.

# మయన్మార్ అంతర్ ఘర్షణలతో ప్రజల ఇబ్బంది

మయన్మార్ ఆగ్నేయాసియా దేశలలో ఒకటి. ఈ దేశానికి భారతదేశం, బంగ్లాదేశ్, చైనా, లావోస్, తాయ్ లాండ్ దేశాలు సరిహద్దు దేశాలుగా ఉన్నాయి. మొత్తం సరిహద్దు 1,930 కిలోమీటర్ల (1,200) పొడవులో మూడవ వంతు అడ్డంకులు లేని బంగాళా ఖాతం, అండమాన్ సముద్రతీరం ఉన్నాయి. దక్షిణాసియా దేశాలలో ఇది పొడవులో 2వ స్థానంలో ఉంది. జనసాంద్రతలో ప్రపంచంలో 24వ స్థానంలో ఉంది. బర్మా జనసంఖ్య 5.88 కోట్లు. మయన్మార్ గ్యాసోలిన్, ఎరువులు, ఫార్మాస్యూటికల్ వస్తువులు, పామాయిల్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాల దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతుంది. మయన్మార్‌లో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని తొలగించి మూడేళ్ల క్రితం మిలిటరీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అప్పటి నుండి ఆర్మీ దళాలు సాయుధ ప్రతిపక్ష సమూహాలతో పోరాడుతున్నాయి. సైన్యం విచక్షణారహితంగా ఫిరంగిదళాలు మరియు వైమానిక దాడులను ఉపయోగించడం వలన అనేక మంది పౌరులు మరణించారు మరియు గాయపడ్డారు. పాఠశాలలతో సహా గ్రామాలు దెబ్బతిన్నాయి మరియు వేలాది మంది పారిపోవాల్సి వచ్చింది. దేశంలోని అనేక ప్రాంతాలలో మొబైల్ ఇంటర్నెట్ డేటా మరియు నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగింది. ఇక్కడ మయన్మార్ మిలిటరీ మరియు ప్రజాస్వామ్య అనుకూల సాయుధ సమూహాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఇది అక్కడ సామూహిక స్థానభ్రంశం మరియు ప్రాణనష్టానికి దారితీశాయి. ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 2.7 మిలియన్ల మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని చూపిస్తున్నాయి. ఇందులో దాదాపు 2.4 మిలియన్ల మంది ఫిబ్రవరి 2021 సైనిక స్వాధీనం తర్వాత నిర్మూలించబడ్డారు. సైనిక పాలనలో మూడవ సంవత్సరంలో, మయన్మార్ దేశవ్యాప్తంగా తీవ్ర ఘర్షణలు, తీవ్రమైన స్థూల ఆర్థిక అస్థిరత మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2023లో ఎక్కువ సామాజిక ఆర్థిక కష్టాలను ఎదుర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో సంఘర్షణ కొనసాగుతోంది. జూలైలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ కరెన్ని స్టేట్‌లో సైన్యం నిషేధిత మందుపాతరలను ఉపయోగించడం యుద్ధ నేరాలకు సమానమని నివేదించింది. మానవ హక్కుల సంస్థ ఫోర్టిఫై రైట్స్ కూడా కరెన్ని స్టేట్‌లో పౌరులపై దాడులు యుద్ధ నేరాలుగా ఉన్నాయని నివేదించింది. పశ్చిమ తీరంలో ఉన్న రాఖైన్ రాష్ట్రంలో పరిస్థితి దిగజారుతున్నట్లు యు యన్ మానవతా వ్యవహారాల కార్యాలయం (ఒసిహెచ్ఎ) ఈ వారం ప్రారంభంలో నివేదించింది. ఉత్తర షాన్ రాష్ట్రంలో కాల్పుల విరమణ కొనసాగడం వలన 2023 చివరిలో స్థానభ్రంశం చెందిన చాలా మంది ప్రజలు స్వదేశానికి తిరిగి రావడానికి వీలు కల్పించింది. గత సంవత్సరం ఈ ప్రాంతంలో ఘర్షణలు పెరగడంతో పారిపోయిన దాదాపు 23,000 మంది పౌరులు 15 టౌన్‌షిప్‌లలోని 141 సైట్‌లలో నిరాశ్రయులయ్యారు. వాయువ్య మరియు ఆగ్నేయ మయన్మార్‌లో సంఘర్షణ పరిస్థితి కొనసాగుతోందని సాయుధ ఘర్షణలు, వైమానిక దాడులు మరియు మోర్టార్ షెల్లింగ్‌తో పౌర భద్రత మరియు డ్రైవింగ్ స్థానభ్రంశం ప్రమాదకరంగా ఉందని ఒసిహెచ్ఎ తెలిపింది. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల పురుషులు మరియు 18 నుండి 27 సంవత్సరాల వయస్సు గల స్త్రీలు కొంత కాలంపాటు తప్పనిసరిగా ఇప్పుడు సైన్యంలో పని చేయాలని, పురుషులు మరియు మహిళలు వరుసగా 45 మరియు 35 సంవత్సరాల వరకు కూడా పనిచేసే అవసరం రావచ్చని బలవంతంగా అధికారం చేపట్టిన తర్వాత దేశాన్ని పాలించే సైనిక ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఇది తప్పనిసరి చేయటం వలన గ్రామాల్లో దాడులను రెట్టింపు చేస్తుంది. ఇటీవలి నెలల్లో మయన్మార్ నగరాల వీధుల నుండి యువకులను కిడ్నాప్ చేయబడ్డారని లేదా మిలిటరీలో చేరమని బలవంతంగా నివేదించారని అయితే గ్రామస్తులను పోర్టర్‌లుగా మరియు మానవ కవచాలుగా ఉపయోగించుకున్నారు. నిర్బంధం నుండి తప్పించుకోవడానికి సరిహద్దులు దాటి పారిపోయే సంఖ్యలు ఖచ్చితంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఒ సి హెచ్ ఎ హక్కుల నిపుణుడు మయన్మార్‌లో ప్రభావితమైన కమ్యూనిటీల కోసం మానవతా సహాయం అందించాలని పిలుపు నిచ్చారు. దానితో సహా సరిహద్దుల మధ్య సహాయాన్ని అందించడంతోపాటు ప్రజాస్వామ్య పరివర్తనకు కట్టుబడి ఉన్న నాయకులకు మద్దతు తెలిపారు. అధిక ద్రవ్యోల్బణం, లాజిస్టిక్స్ అంతరాయం మరియు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా వ్యవసాయం, తయారీ మరియు వాణిజ్యంతో సహా వివిధ రంగాలలో మందగమనం కారణంగా 2024లో మయన్మార్ జిడిపి కేవలం 1 శాతం మాత్రమే పెరుగుతుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.

**– జనక మోహన రావు దుంగ, శ్రీకాకుళం**

# 'ఆదిలాబాద్' స్థానంపై కాంగ్రెస్.. కన్ఫ్యూజ్!

**ఏఐసీసీ, టీపీసీసీలో భిన్నాభిప్రాయాలు**

**'ఆదివాసీ' కోసం రాష్ట్ర నాయకత్వం పట్టు**

**'లంబాడా'ల వైపు జాతీయ నాయకత్వం మొగ్గు**

**'హైకమాండ్' వద్దకు ఎంపీ టికెట్టు ఆశావహులు**

**ఒకరిపై మరొకరి ఫిర్యాదులు**

**ఆసక్తికరంగా 'హస్తం' ఇంటర్నల్ పాలిటిక్స్**

రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన తర్వాత.. లోక్ సభ ఎన్నికల్లోనూ సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్.. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. శాసనసభ ఎన్నికల ఓట్ షేరింగ్ ను పరిశీలిస్తే ఇక్కడ 'హస్తం' మూడో స్థానంలో ఉన్నది. దీంతో ఈ సెగ్మెంట్ పై స్పెషల్ ఫోకస్ పెట్టేందుకు మంత్రి సీతక్కను పార్లమెంట్ ఇన్ చార్జిగా, జిల్లా ఇన్ చార్జి మంత్రిగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు సుమారు 22 మంది నాయకులు దరఖాస్తు చేసుకోగా.. అభ్యర్థి ఎంపిక విషయంలో ఏఐసీసీ, టీపీసీసీ మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. పరిశీలనలు, సర్వేల తర్వాత లంబాడాలను క్యాండిడేట్ గా ఎంపిక చేయాలని జాతీయ నాయకత్వం సూచిస్తుండగా.. ఆదివాసీ అభ్యర్థికి టికెట్టు ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఇప్పుడు ఈ పంచాయితీ 'హస్తిన'కు చేరగా... రాహుల్ గాంధీ నిర్ణయమే ఫైనల్ కానున్నట్లు సమాచారం.

**దరఖాస్తులు ఫుల్..**

కాంగ్రెస్, బీజేపీలకు ఆదిలాబాద్ ఎంపీ స్థానం 'హాట్ సీట్'గా మారగా, టికెట్టు ఆశిస్తున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉన్నది. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు బీజేపీ నాయకత్వానికి 42 మంది దరఖాస్తు చేసుకుంటే.. కాంగ్రెస్ టికెట్టు కోసం 22 మంది అప్లయ్ చేశారు. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు రాజకీయ నేతలతోపాటు ఆఫీసర్లు, రియల్టర్లు, న్యాయవాదులు, సంఘసేవకులు ఆసక్తి కనబరుస్తున్నారు. కాగా, కాంగ్రెస్ టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాంనాయక్ తోపాటు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్, ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్, రియల్టర్ శ్రీనివాస్ నాయక్, న్యాయవాది జాదవ్ శ్రవణ్ కుమార్ ఉన్నారు. వీరితోపాటు ఆత్రం సుగుణ, జాదవ్ రాంకిషన్ నాయక్, తొడసం ధనలక్ష్మి, కోట్నాక్ తిరుపతి, ఆత్రం రోషన్ కుమార్, ఆత్రం భాస్కర్, సేవాలాల్ రాథోడ్ సైతం రాష్ట్ర నాయకత్వం వద్ద తమ ఆసక్తిని కనబర్చారు.

**ఆల్రెడీ షార్ట్ లిస్ట్?**

తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు 309 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ఎలక్షన్, స్క్రీనింగ్ కమిటీలు పలుమార్లు భేటీ అయి ఆదిలాబాద్ నుంచి కొందరి పేర్లను షార్ట్ లిస్ట్ చేసి హై కమాండ్ కు పంపినట్లు తెలిసింది. ఇందులో కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్, ఐఆర్ఎస్ అధికారి ప్రకాశ్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ తోపాటు పలువురి పేర్లు ఉన్నట్లు సమాచారం. అయితే షార్ట్ లిస్ట్ లో ఉన్న నేతలతోపాటు, తమ పేర్లను ఎందుకు హై కమాండ్ కు పంపించలేదో తెలుసుకోవడానికి ఇతర దరఖాస్తుదారులు సైతం పలుమార్లు హస్తినకు వెళ్లి జాతీయ నేతలతో కలుస్తున్నట్లు సమాచారం.

**ఒకరిపై మరొకరి ఫిర్యాదులు..**

రాష్ట్రంలో స్క్రీనింగ్ ప్రాసెస్ కంప్లీట్ కావడంతో టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న నేతలంతా పలుమార్లు ఢిల్లీ వెళ్లి వస్తున్నారు. తమ గురించి ఆలోచించాలని జాతీయ నేతలను వేడుకుంటున్నారు. అయితే ఒకరిపై మరొకరు ఫిర్యాదులు సైతం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన ఓ నేత.. దశాబ్దాలుగా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న వారిని కాదని.. అధికారులు, రియల్టర్లకు ఎలా ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. అంతేకాకుండా తనకు టికెట్టు కేటాయించాలని రాష్ట్ర నాయకత్వానికి మొరపెట్టుకున్న ఓ మాజీ ఎమ్మెల్యే.. వారు ససేమీరా అనడంతో నేరుగా ఢిల్లీకు వెళ్లినట్లు తెలిసింది. అక్కడ డైరెక్ట్ గా డీకే శివకుమార్ తో మంతనాలు జరిపినట్లు సమాచారం. ఈ వ్యవహారాలు ఇలా ఉండగా.. ఓ కాంగ్రెస్ నేత అయితే తనకు ఇంటర్నల్ గా ఇండికేషన్ ఇచ్చారంటూ 'సోషల్ మీడియా'లో ప్రచారాన్ని సైతం మొదలుపెట్టడం గమనార్హం.

**దరఖాస్తు చేసుకున్నా.. చేసుకోకున్నా..!**

దరఖాస్తుతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ లాస్ట్ టైమ్ లో ఎవరికైనా టికెట్టు కేటాయించే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ పోటీ చేసే వారి నుంచి అప్లికేషన్లను ఆహ్వానించింది. ప్రతి సెగ్మెంట్ నుంచి పదుల సంఖ్యలో దరఖాస్తులు వెళ్లాయి. అయితే చెన్నూరు నియోజకవర్గం నుంచి కూడా పలువురు దరఖాస్తు చేసుకోగా.. అసలు దరఖాస్తు చేసుకోని, బీజేపీ నుంచి చేరిన గడ్డం వివేక్ ను టికెట్టు ఇచ్చి బరిలో దింపింది. ఆదిలాబాద్ ఎంపీ స్థానం విషయంలో కూడా కొంతమేర ఇలాగే జరిగే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

**-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,**



# భద్రతా మండలి విస్తరణ లేనే లేదు

ఐక్యరాజ్య సమితి, భద్రతమండలిలో ఎప్పటి నుంచో ఐదు దేశాలకే శాశ్వత హోదా ఉంది. ఆరవ దేశం చేరికపై భారత్ పేరు అప్పుడప్పుడు వినిపించినా అదంతా ఓ నాటకం. శాశ్వత హోదా ఉన్న దేశాలు అమెరికా, రష్యా, చైనా ఫ్రాన్స్ , బ్రిటన్ మొదలగు దేశాలు ఏ నాడైనా సమీష్టిగా కూర్చొని మాటలాడు కున్నట్లు ఎక్కడా కనిపించదు. ఉట్టిగానే భారత్ కు శాశ్వత హోదా ఇవ్వడం సమచితం అని ఆయా దేశాలు పలుకు తున్నా అది నెరవేరేది కాదు. చైనా ఏనాడు కూడా భారత్ కు మద్దతు ఇవ్వదు. భారత్ కు ఆరవ దేశంగా అవకాశం ఇవ్వదు. పైగా అడ్డు పుల్ల వేస్తుంది. అన్ని దేశాలు ఒక వేళ ఒప్పుకున్నా తనకున్న వీటో అధికారం తో తోసిపుచ్చుతుంది. అందుకే ఆయా రాజ్యాలు ఏక సమావేశం కావడం లేదు. ఇదంతా 'వీటో 'పవర్ తెస్తున్న చిక్కు. ముందు 'వీటో 'పవర్ ను రద్దు చేయాలి. ఈ పవర్ ను రద్దు చేయాలి అంటే అది అగ్రదేశంతో సహా అన్ని రాజ్యాలు పూనుకోవాలి. దానికి అవి సుముఖంగా ఉండవు. భద్రతా మండలి లో తలవని తలంపుగా భారత్ శాశ్వత హోదాలో చేరితే అటు చైన, ఇటు పాక్ తాళలేవు. భారత్ చేరికను అవి ఎట్టి పరిస్థితులలో చేరానివ్వవు. ఇక్కడ పాక్ కు ఆ అధికారం లేకపోయినా నక్క జిత్తులతో అది శాశ్వత రాజ్యలతో రాయబారం నడుపుతుంది. ఫ్రాన్స్ దేశం భారత్ కు సంపూర్ణ మద్దతు అంటుంది. కాని ఆచరణలో అది జరగదు. రష్యా అయితే ఓకే మాట మీద నిలబడుతుంది. భారతకు అన్ని హంగులు, లక్షణాలు ఉన్నాయి అని చెబుతుంది. ఇలా నాలుగు శాశ్వత రాజ్యాలు చెప్పకనే చెబుతాయి. కాని చైనా మాట వరుసకు కూడా భారత్ పేరు ఎత్తదు. ఆరవ దేశంగా భారత్ యే కాక సౌత్ ఆఫ్రికా, బ్రెజీల్, జర్మనీ ఇత్యాది దేశాలు కూడా భద్రతా మండలిలో శాశ్వత హోదాలో చేరాలి అని ఉవిళ్లూరుతున్నాయి. కాని అది నెరవేరే లక్ష్యం కనుచూపు మేరలో కనిపించడం లేదు. అసలు యే దేశాన్ని కూడా చేర్చుకోవాలి అనే ధ్యాస కూడా లేదు. మా దే జరగాలి, మేము మాత్రమే ఉండాలి అనే ధోరణి కనిపిస్తోంది. సంస్కరణలు ఎన్నో చేస్తున్నాయి. అటువంటప్పుడు భద్రతా మండలిలో ఎందుకు సంస్కరణలు తేలేక పోతున్నారు. శాశ్వత హోదా గల దేశాలు ఆలోచించాలి. ఊహు అటువంటివి ఆయా దేశాలు ఆలోచించవు. వివిధ దేశాల శిఖరాగ్ర సమావేశాల లో భద్రతా మండలిని సంస్కరిస్తాం అని ఊదరగొడుతుంటాయి. అప్పుడు మాత్రమే భారత్ పేరు గుర్తు వస్తుంది. తర్వాత ఆ ఊసే ఉండదు. ఆ రాజ్యాలు వివిధ రాజకీయాలతోను, కార్యకలాపాలతోను మునిగి ఉంటాయి. వాస్తవంగా చొరవ తీసుకోవాలి అంటే అమెరికానే ముందడుగు వేయాలి. క్యాలెండరు ఇయర్ లో భద్రతా మండలి సమావేశం కేవలం శాశ్వత సభ్య దేశాలే పాల్గొనాలి అని ఒక తారీఖు కేటాయించాలి. ఆ సభ్య దేశాల సమావేశం లో ఒక ఆచరణాత్మక నిర్ణయాన్ని ఉమ్మడిగా ప్రకటించాలి. వీటో అధికారం రద్దు చేయాలి.ఒక వేళ సమావేశానికి యే దేశమైన హాజరు కాకపోతే తొలగించి మరో దేశాన్ని చేర్చుకునే అంశాన్ని పరిశీలించాలి. ఇదంతా పారదర్శకంగా జరగాలి. సభ్య దేశాలు అన్ని ఒక మాటకు కట్టుబడి ఉండాలి. అప్పుడు కాని భద్రతా మండలిలో ఆరవ దేశం కాదు, మరిన్ని దేశాలు చేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే భద్రతా మండలి లో సంస్కరణలు జరగవు. అంతా ఎండ మావే, విస్తరణ అనే మాట ఉండదు.

**..... కనుమ ఎల్లారెడ్డి,**

### రెండే కష్టం మూడోది అసాధ్యం..

# కాంగ్రెస్‌కు మమత చురకలు

కోల్‌కతా : తాను దుర్బిణి వేసి చూసినా కాంగ్రెస్‌కు మూడో సీటు ఇవ్వడానికి ఏదీ కన్పించడం లేదని టిఎంసి అధినేత్రి మమత బెనర్జీ స్పందించారు. ఇండియా కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు రెండు సీట్లు ఇస్తామని , అంతకు మించి ఇవ్వడానికి కుదరదని కాంగ్రెస్ నేతలకు మమత తేల్చిచెప్పారు. అయితే తమకు కనీసం ఐదు లేదా మూడు సీట్లు అయినా ఇవ్వాల్సి ఉంటుందని కాంగ్రెస్ కోరడంపై మమత బెనర్జీ శుక్రవారం నిర్మొహమాటంగానే జవాబు చెప్పారని వెల్లడైంది. తాము ఇస్తామన్నా కాంగ్రెస్ పార్టీకి బలీయమైన గెలిచే మూడోస్థానం ఉందా? తనకు అయితే ఎంత వెతికినా ఇది కన్పించడం లేదని మమత వ్యాఖ్యానించారు. ఇప్పుడు బెంగాల్‌లో బిజెపి ఆధీనంలో ఉన్న మూడు స్థానాలు డార్జిలింగ్, మాల్దా, రాణిగంజ్ నుంచి పోటీ చేస్తామని కాంగ్రెస్ చెపుతోంది. ఇక పురులియా కూడా బిజెపి స్థానంగా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఎస్‌పి, ఇతర చోట్ల ఆప్‌తో సీట్ల సర్దుబాట్ల తంతుతో కాంగ్రెస్ సాధ్యమైనంత త్వరగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు కుదుర్చుకుని , ఇండియా కూటమిని ఎన్‌డిఎకు సరైన ధీటుగా నిలిపితీరాలని పట్టుదలతో ఉంది. ఈ దిశలో రాహుల్, ప్రియాంక గాంధీలు ఎక్కువగా చొరవ తీసుకుంటున్నారు.


# మద్యం మత్తులో పెరుగుతున్న మందుబాబుల ఆగడాలు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతి మించి పోతూ వున్నాయి.బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల అవరణ లో రాత్రి పూట తాగి సీసాలు పగులగొట్టి , మల మూత్ర విసర్జన చేస్తూ అటు పాటశాలల వాతావరణం కలుషితం చేస్తూ వున్నారు.గది ,కిటికీ అద్దాలు పగుల గొట్టడం వస్తువులను దొంగి లించడం కూడా చేస్తూ వున్నారు.బాగ తాగి పరిమితి ఎక్కువై తూలుతున్నారు. కొన్ని సందర్భాల్లో నడవడానికీ వీలుకాక పడిపోతున్నారు. మద్యానికి బానిసైన కొంతమంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్‌రూం అందుబాటులో ఉన్నా.. చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొనుగోలుచేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటే భాగా తాగేస్తున్నారు. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యం మత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడటం, నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది దుకాణాల వద్ద, అంతర్గత రహదారుల పక్కన,చెట్ల కొమ్మలు , పొదల మధ్య , కెనాల్ ప్రాంతాల్లో కాస్త స్థలం చూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యథేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండటంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమవాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నారు.మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. పోలీస్ అధికారుల తనిఖీలు లేక పోవడం,పెట్రోలింగ్ వాహనాలు మద్యం షాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం,సంబధిత అధికారులకు నెల నెల వారి మామూల్లు ముట్టడం వల్ల వారు దరిదాపు లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూవున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్తితి అన్ని జిల్లా,మండల కేంద్రంలలోని మద్యం షాపుల వద్ద వుంది.అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి.

**కామిడి సతీష్ రెడ్డి,,జయశంకర్ భూపాలపల్లి జిల్లా..9848445134**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. అన్ని కంపార్టుమెంట్లు ఫుల్

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకున్నారు. దీంతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 57,973 మంది భక్తులు దర్శించుకోగా 21,722 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.95 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారు విహారం.. తిరుపతి గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా గోవిందరాజస్వామి వారు తెప్పలపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. తెప్పలను అధిరోహించిన స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో మొత్తం ఏడు చుట్లు తిరిగారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల ఫాసిస్ట్ హంతక దాడి హేయమైన చర్య

## రైతులపై కాల్పుల్లో పాల్గొన్న పోలీసులపై చర్య తీసుకోవాలి - సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల ఫాసిస్ట్ హంతకు దాడి హేయమైన చర్య అని రైతులపై కాల్పుల్లో పాల్గొన్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల శాఖ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మరణిం చాడని ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని సూచించారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన (పంటకు ఎం.ఎస్.పి ) పంటలన్నింటికీ కనీస మద్దతు ధర కల్పించి ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకు రావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీ కరణను నిలుపుదల చేయాలని, కౌలు రైతులకు తగిన రక్షణ కల్పిం చాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేశ రుతుగా ఉపసం హరించుకోవాలని కోరారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటంలో మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ ,కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిదర్శన మనీ అన్నారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటంతో సాగు చట్టాల ఉపసంహరణకు, రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా, తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమైన ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి, నిర్బంధం, అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదనిఅన్నారు.శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించవలసిందిగా ప్రజలను, ప్రజాస్వామిక వాదులను మేధావులను కోరుతున్నా మన్నారు. రైతుల డిమాండ్స్ పరిష్కారం కాకపోతే రైతులకు అండగా కార్మిక వర్గం ఉంటుందని తెలిపారూ. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవదానం, శ్రీనివాస్ తిమ్మప్ప, వీరేష్ ,భాష నర్సింలు, సాధులు మల్లారెడ్డి, కరుణాకర్, సురేష్, మహిళా సంఘం కుత్బుల్లాపూర్ మండలాధ్యక్షురాలు రావుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా మీతో కలిసి నడుస్తా
- మహిళల గొంతుకనవుతా - ఒక్క సారి అవకాశం ఇవ్వండి
- చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత సునీత రెడ్డి





**శేరిలింగంపల్లి - నినాదం న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ నేత పట్నం సునీతా రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్య కర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆమె శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ నివాసంలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో శేరిలింగం పల్లి కాంగ్రెస్ పార్టీలో తన ఐటి ఉద్యోగానికి రాజీనామా చేసిన కోట్ల దీప్తి రెడ్డి, కోట్ల రజత్ భార్గవ్ రెడ్డిలతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి సునీతా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆమె సాధారణంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీని చేకూర్చాలని నాయకులు కార్యకర్తలకు ఆమె పిలుపుని చ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిం దని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు విసిగి వేశారు పోయారని ఈసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రతి ఒక్కరు ఎదురు చూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు పోటీకి ముందే చతికిల పడ్డాయని రావణ కాలంలో భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీ జనాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఒక సైని కుడు ఆ పని చేస్తే గెలుపు మనదేనని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై ముస్లిం నేతలతో 200 మంది చేరిక

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు ముస్లిం నేతలు వివిధ పార్టీలకు చెందిన 200 మంది



అనుచరులతో కలిసి కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ దేవేందర్ నగర్ లో వివిధ పార్టీల నుండి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై ఎస్ కె.అఫ్జల్, రియాజ్ ఖాన్, మాస్టర్ సాబ్, ముక్తార్ అహ్మద్, మొహ్మద్ జాకీర్ లు వారి మిత్రబృందంతో కలిసి 200 మంది శుక్రవారం మైనారిటీ టీం ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో ఇప్పటికే 2 గ్యారంటీలు అమలు చేశామని మార్చి నెల నుండి మరో 2 గ్యారంటీలు అమలు అవబోతున్నాని తెలియజేసారు. ఈ 6 గ్యారంటీలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా కార్యకర్తలు అందరు పని చేయాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిని చేసుకునే దిశలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కు ఘన నివాళులు



**అల్వాల్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పట్ల పాల్గొన్న పలువురు నాయకులు నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే వెంకటేష్, పాటుమల్కాజిగిరి శాసన సభ్యులుశ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆమె అకాల మరణం తనను కలచి వేసింది అని ఆమె కుటుంబ సభ్యులకు మిత్రులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.గొప్ప భవిష్యత్ ఉన్న యువ నాయకురాలు లాస్య నందిత , ప్రజల మద్దతు తో ఎన్నికై ఇలా అర్థాంతరంగా మరణించడం చాలా విషాదకరం అని తెలిపారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## విశ్వకర్మ కాలనీ సర్వేనెంబర్ 190లో గల ప్రభుత్వ భూములు కాపాడండి

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ సర్వేనెంబర్ 190లో గల ప్రభుత్వ భూములను అన్యా క్రాంతం కాకుం డా కాపాడాలని ఎమ్మార్పీఎస్ నేతలు కుత్బుల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. విశ్వకర్మ కాలనీ సర్వేనెంబర్ 190 లో ఉన్న ప్రభుత్వ భూములలో భూ కబ్జాదారులు ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మించారని వాటిని వెంటనే తొలగించి భూములను కాపాడాలని కోరుతూ డిప్యూటీ ఎమ్మార్వో అశ్విని కుమార్ కు అందజేసిన విడిచిపత్రంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతిలో బందీగా మిగిలిపోయి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములను ప్రభుత్వ అధికా రులు కాపాడి ప్రజాప్రయోజన కార్యక్రమాలకు వినియోగించేలా సత్వర చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, సంఫీ మహేష్, యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, మండల సీనియర్ నాయకులు మట్ట నరసింహులు, రాజేందర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆవుల జగన్ యాదవ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన సోదరుడి వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ పత్తి డిడి పై గ్రూప్ సభ్యులకు శిక్షణ



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల సమాఖ్య భవనంలో ఐకెపి గ్రూప్ సభ్యులకు లక్ పత్తి డిడిపై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు అదనపు డిఆర్డిఓ భీమయ్య, డిపిఎం హెచ్డి జయశ్రీ హాజరైనారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పటాన్చెరు, మండలాలకు సంబంధించిన సభ్యులకు శు క్రవారంశిక్షణ నిర్వహించారు. ఏపీఎం ఐబీ శ్రీదేవి, వీఓఏ లు,సిసీలు మరియు పటాన్చెరు ఎండీల్ ఏపీఎం కె .శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** అచ్చంపేట నియోజకవర్గం పదరా మండల పరిధిలోని రాయల గండి గ్రామం చెన్నకేశవ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు సమస్య తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం సిసి రోడ్లను తవ్వడం వలన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు నూత నంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు.ఈ సంద ర్భంగా కాంట్రాక్టరు ను సిసి రోడ్లు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉండే వారికి నేనున్నానంటూ సొంటి రెడ్డి పున్నారెడ్డి చేయూతనందిస్తాడు

### బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి సంహిత వైద్య ఖర్చులకు రూ 25000 అందజేత



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** ఆపదలో ఉండే వారికి అన్నా అని పిలిస్తే మీకు అండగానే ఉన్నానంటూ ముందుకు వచ్చి చేయితనదించడమే సొంటి రెడ్డి పున్నారెడ్డి జీవిత లక్ష్యంగా ఎంచుకున్నాడు. ఎల్లప్పుడూ సహాయ కార్యక్రమాల్లో ముందుండే టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి మరొకసారి తన సేవా భావాన్ని చాటుకు న్నారు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ సంస్కృతి ఎంక్లేవ్ లో నివసిస్తున్న సత్యనారాయణ రాజేష్ కూతురు సంహిత బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాజేష్ దంపతులు తమ కుమా ర్తె అనారోగ్యమును చూసి తట్టుకోలేని ఆ చిన్నారి తల్లిదండ్రులు పడే ఆర్థిక పరమైన బాధలను తెలు సుకొని సొంటి రెడ్డి పున్నారెడ్డి చెలించి పోయారు. మానవతా దృక్పథంతో శుక్రవారం సొంటి రెడ్డి పున్నారెడ్డి కూతురు హేమ శ్రీ జన్మదిన వేడుకల సందర్భంగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న పాప సంహితకు వైద్య ఖర్చుల నిమిత్తం 25,000 రూపాయల ఆర్థిక సహాయం సంహిత కుటుంబ సభ్యులకు పున్నారెడ్డి దంపతులు వారి కుమార్తె హేమశ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం "బి" బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య, వెంకటరామిరెడ్డి, రాజారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ రాష్ట్ర సంఘ సమావేశం



**అల్వాల్, ఫిబ్రవరి23 (నినాదం న్యూస్):** తెలంగాణ రిటైర్డ్ ఎంప్లా యీస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణా 21-2-2024 నాడు రాష్ట్ర సంఘంలో తేట సంఘం ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా గౌరవ సభ్యు లు , మరియు గౌరవ అతిథులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. అధ్యక్షులు పూరి వెంక టయ్య , సంఘం ఆవిర్భావ నాయకులు బాటు సంఘం ఎలా అబివృద్ధి చెంది రాష్ట్ర లో పెన్షనర్స్ సమస్యల సాధనలో ముందున్నది, ఇతర వక్తలు ప్రసంగిం చారు. గౌరవ సభ్యులు . ముఖ్య అతిథుల ను సంఘానికి ఆర్థికంగా బలోపేతం చేస్తున్న సభ్యులను రాష్ట్ర సంఘం తరఫున మన్నించారు. ఈ సమావేశములో పాల్గొన్న గౌరవ్ సభ్యులు శ్రీ రాములు ముదిరాజ్, జయంత రెడ్డి, కుమార స్వామి, వినోద్ కుమార్, ఆనంద మూర్తి, నాగభూషణం, శ్రీనివాస్, నయీముల్ల, ప్రతాప్ రెడ్డి, నర్సింగ్ రావ్, ప్రభాకర్ రావుచివర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పసుపులేటి విజయ కుమార్ నివేదిక సమర్పణ, మరియు తీర్మానాలు ప్రవేశపెట్టారు. 1. వేతన సవరణ నివేదికలో పిఆర్సి పెన్షనర్స్ కావలసిన విషయాల ను తుదమెరుగులు తిద్ది సమర్పించాలి 2. కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి పెన్షనర్ స్ ఆదుకోవాలని తీర్మానం.3 రాష్ట్ర లో అన్ని జిల్లాల, మండల శాఖలు ఎన్నికలు మార్చ్ 25-3-24 లోపు నిర్వించి రాష్ట్ర సంఘానికి సమర్పించాలి, అందరు జీవిత సభ్యులు ఉండాలి. సభఆమోదం పొందిన తర్వాత ధన్యవాదాలు తెలిపారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

### కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్)** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం పీఎం రెడ్డి నగర్ లో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నందిత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులు గుత్తేదారుకు తెలిపారు. అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు

# శానిటేషన్‌పై అవగాహన



**అల్వాల్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ పరిధి భూదేవి నగర్ లోని రైల్వే ట్రాక్ పక్కన గల గుడిసెల వాసులకు స్వచ్ఛతపై అల్వాల్ మున్సిపాల్ డి సి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం హెచ్ ఓ మంజుల ఆధ్వర్యంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు ప్రతిరోజు స్వచ్ఛ ఆటో వస్తుందని తమ ఇంటిలోని చెత్తను ఆటోలో అందజేయాలని ఆయన సూచించారు. రోడ్డుపైన స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, వంట చేయడం, అంట్లు తోమడం వంటి పనులు చేయకూడదని వారికి తెలిపారు. అదేవిధంగా నివాసాల పక్కన రోడ్డు పైన పాత సామాన్లు, పనికిరాని సామాన్లు పెట్టరాదని సూచించారు. రోడ్డుపై వచ్చే, పోయే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని ప్రతి ఇంటికి తిరుగుతూ చెప్పడం జరిగింది. రాత్రి సమయంలో జివిపి వద్ద పారిశుద్ధ్య కార్మికులను పెడుతున్నామని, రాత్రి సమయాలలో జివిపి వద్ద ఎవరైతే చెత్తను పారేస్తారో అక్కడ కూడా కార్మికులను పెట్టినామని తెలియజేశారు. చెత్తను బయట పారవేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# ఉద్యోగాలను ఉద్యమంగా భావించిన న్యాయపతి దంపతులు

న్యాయపతి రాఘవరావు... ఈ పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు. పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహం తో ఎదిరి చూసే వారు. ప్రోగ్రాం ప్రారంభం అయిందంటే శ్రద్ధగా రెడియోలకే అతుక్కు పోయే వారు. న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 - ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్దుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13 న ఒరిస్సాలోని బరంపురం లో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరం లోని మహారాజ కళాశాల లో డిగ్రీ పూర్తి చేసారు. 1934 లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి. డిగ్రీ అయ్యాక, మద్రాసు లో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి , ఆకాశవాణి లో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రామాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య" గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్... పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు. ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం. రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రామూ సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు. రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రికను ప్రచురించడం. అంతవరకూ పిల్లల కంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే



ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది. రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలిసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాల అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలపత్రికలు ఎన్నో వెలిశాయి. జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) స్థాపనకు ఆయన విశేషమైన కృషి చేశారు. ఆ సంఘంలో అనేక చక్కని కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. సంగీతం , నాట్యం, నాటకం, మేజిక్. హిప్నాటిజం రంగాల్లో కూడా శిక్షణనిస్తూ అదొక బాలల దైవ మందిరంగా అలరారుతోంది. బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు. బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు. బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖా ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# పురుచ్చితలైవి జయంతి

ఒక రాష్ట్ర రాజకీయాలను కంటి చూపుతోనే శాసించిన అతి కొద్ది మంది రాజకీయ నేతల్లో జయ లలిత ఒకరు. తమిళనాడు రాష్ట్రానికి ఆరు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. సినీ నటిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. అన్నాడీఎంకే అధినేత్రిగా.. తమిళనాడు సీఎంగా ఎదిగిన తీరు నిజంగా అద్భుతం. 1991 నుంచి 2016 మధ్య ఆమె 14 ఏళ్లపాటు ఆమె తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేశారు. 1948 ఫిబ్రవరి 24న కర్ణాటకలోని మండ్య జిల్లా పాండవపుర తాలూకా లోని మెల్కోటేలో.. తమి ళ అయ్యంగార్ కుటుంబంలో జన్మించారు. జయలలిత తల్లి వేదవల్లి, తండ్రి జయరాం. జయరాం లాయరుగా పని చేసే వారు. అయ్యంగార్ల సంప్రదాయం ప్రకారం తల్లిదండ్రులు ఆమెకు పెట్టిన రెండు పేర్లు కోమలవల్లి, జయలలిత. ఆమె తాత నరసిం హన్ రంగాచార్యులు.. మైసూరు మహారాజా సంస్థానంలో ఆస్థాన వైద్యునిగా ఉండేవారు. జయలలిత జన్మించిన రెండేళ్లకే ఆమె తండ్రి చని పోయారు. దీంతో ఆమె కుటుంబం బెంగుళూరులోని అమ్మమ్మ గారింటికి చేరారు. తల్లి వేదవల్లి బెంగుళూరులో చిన్న ఉద్యోగంలో చేరారు. జయలలిత చాలా చురుకైన విద్యార్థిని. చదువులోనే కాకుండా ఆటపాటల్లోనూ ఆమె ముందుండే వారు. ప్రాథమిక విద్యను బెంగుళూ రు బిషప్ కాటల్ బాలికల పాఠశాల లో పూర్తి చేశారు. మద్రాసు చర్చ్ పార్క్ కాన్వెంట్‌లోను కొనసాగిం చిన జయలలిత మెట్రిక్యులేషన్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచారు. చదువు కుంటూనే సంప్రదాయ భరత నాట్యం తో పాటు మోహినీ యాట్టం, మణిపురి, కథక్ వంటి నృత్య రీతులను జయలలిత నేర్చు కున్నారు. సంప్రదాయ కర్నాటక సంగీతం కూడా అభ్యసించారు. మద్రాస్‌లో రంగస్థల నటిగా స్థిరపడ్డ సోదరి అంబుజవల్లి వద్ద ఉంటూ.. సినిమాలో నటించాలనే ప్రబలమైన కోరికతో, అవకాశాల కోసం ప్రయత్నించారు. సంధ్య అనే పేరుతో తన ప్రస్థానాన్ని నాటకాల తో ప్రారంభించి.. ఆశించిన విధంగా సినీ నటి స్థాయికి ఎదిగారు. జయలలిత 1961 లో కన్నడ సినిమా "శ్రీ శైల మహాత్మే" తో సినీ రంగ ప్రవేశం చేశారు. బాలనటిగా అడుగు పెట్టారు. 1965 లో సీ.వీ. శ్రీధర్ దర్శకత్వం వహించిన "వెన్నిరాడై"తో తమిళ చిత్ర సీమలో అరంగేట్రం చేశారు. ఆ తర్వాత ఎమ్.జీ. రామచంద్రన్ (ఎమ్‌జీఆర్) సరసన 28 సినిమాలు, శివాజీ గణే షన్‌తో 17 సినిమాలలో నటించా రు. నటనలో ప్రతిభ కనబరిచి నందుకు ఆమె ఎన్నో అవార్డులను సాధించారు. జయలలిత తమిళం తో పాటు తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అనర్గళంగా మాట్లా డే వారు. తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో దాదాపు 140 సిని మాల్లో జయలలిత నటించారు. ఆమె నటించిన ఏకైక హిందీ సినిమా ఇజ్జత్. జయలలిత ...కథానాయకుని కథ (1965), మనుషులు మమతలు (1965), ఆమె ఎవరు? (1966), ఆస్తిపరులు (1966), కన్నెపిల్ల (1966), గూఢచారి 116 (1966), నవరాత్రి (1966), గోపాలుడు భూపాలుడు (1967), చిక్కడు దొరకడు (1967), ధనమే ప్రపంచ లీల (1967), నువ్వే (1967), బ్రహ్మచారి (1967), సుఖ దుఃఖాలు (1967), అదృష్టవంతులు (1968), కోయంబత్తూరు ఖైదీ (1968), తిక్క శంకరయ్య (1968), దోపిడీ దొంగలు (1968), నిలువు దోపిడి (1968), పూలపిల్ల (1968), పెళ్ళంటే భయం (1968), పోస్టు మన్ రాజు (1968), బాగ్దాద్ గజ దొంగ (1968), శ్రీరామకథ (1968), ఆదర్శ కుటుంబం (1969), కథా నాయకుడు (1969), కదలడు వదలడు (1969), కొండవీటి సింహం (1969), పంచ కళ్యాణి దొంగల రాణి (1969), ఆలీ బాబా 40 దొంగలు (1970), కోటీశ్వరుడు (1970), గండికోట రహస్యం (1970), మేమే మొనగాళ్లం (1971), శ్రీకృష్ణ విజయం (1971), శ్రీకృష్ణసత్య (1971), భార్యా బిడ్డ లు (1972), డాక్టర్ బాబు (1973), దేవుడమ్మ (1973), దేవుడు చేసిన మనుషులు (1973), లోకం చుట్టిన వీరుడు (1973), ప్రేమలు - పెళ్ళి ళ్ళు (1974), నాయకుడు %--% వినా యకుడు (1980) తదితర తెలుగు చిత్రాలలో విభిన్న పాత్రలలో జయలలిత నటించారు. ఎం. జీ. రామచంద్రన్ స్థాపించిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐడీఎంకే) లో చేరడం ద్వారా ఆమె తన రాజ కీయాల్లోకి అడుగు పెట్టారు. ఎంజీఆర్ కు సన్నిహితురాలిగా ఉంటూ 1984 నుంచి 1989 మధ్య రాజ్యసభ సభ్యురాలిగా పని చేశారు. 1987 లో ఎమ్‌జీఆర్ మరణానంతరం 1989 లో ఏఐడీఎంకే అధినేత్రి




అయ్యారు. 1991 లో పార్టీని అధికారం లోకి తెచ్చి, తమిళనాడులో మొత్తం పదవీకాలం పూర్తిచేసిన మొదటి మహిళా ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారు. తమిళనాట రాజకీ యాల్లో క్రియాశీలకంగా వ్యవహ రించి 'పురుచ్చి తలైవి' (విప్లవ నాయకురాలు)గా పేరు గాంచిన జయలలిత 43 ఏళ్లకే ఆమె ముఖ్యమంత్రి అయి, అత్యంత పిన్న వయసులోనే తమిళనాడు సీఎంగా ఎన్నికైన వ్యక్తిగా ఆమె రికార్డు నెలకొల్పారు. ఆరుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో అక్రమాస్తుల కేసులో ఆమె జైలుకు కూడా వెళ్లారు. అనారోగ్యం కారణంగా 75 రోజులు మృత్యు వుతో పోరాడిన తర్వాత డిసెంబరు 6, 2016 న ఆమె కన్ను మూశారు. ఆమె మరణం ఎన్నో వివాదాలకు నెలవైంది. 74 రోజులపాటు అపోలో హాస్పిట ల్‌లో చికిత్స పొంది ప్రాణాలు వద లిన జయలలిత జీవితం ఆధారంగా బాయోపిక్స్ వస్తున్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# అనంత మహిమాన్వితం మహామాఘి

నక్షత్ర మండల మార్గాన్ని అనుసరించి చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతూ ఉంటాడు. ఆ మార్గంలో లెక్కలేనన్ని నక్షత్రాలు ఉన్నాయి. సదరు మార్గాన్ని మన పూర్వీకులు ఇరవై ఏడు భాగాలుగా విభజించారు. అవి దాదాపు సమా నంగా ఉంటాయి. ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క పేరు పెట్టారు. ఆ భాగంలో ఎక్కువ కాంతి వంతంగా ఉండే నక్షత్రాన్ని బట్టి ఆ భాగానికి పేరు పెట్టారు. ఇరవై ఏడు నక్షత్రాలలో మఘ ఒకటి. అందులో ఐదు ప్రముఖ నక్షత్రాలు పల్లకి ఆకా రంలో చెదరి ఉంటాయి. మాసానికి ఒక సారి చంద్రుడు ఆ నక్షత్రంలో ప్రవేశిస్తాడు. కాని ఏడాదిలో ఒకేసారి చంద్రుడు పదహారు కళలతో ఒప్పుతూ మఘ నక్షత్రంలో ప్రవేశిస్తాడు. అదే మాఘ పూర్ణిమ. దానినే "మహామాఘి" అంటారు. చంద్రుడు కాంతి నిస్తంద్రుడై ప్రకాశించే దినాలు ఏడాదికి పన్నెండు ఉంటాయి. అవే పద హారు కళలతో ఒప్పుతూ చంద్రుడుండే రోజులు. పన్నెండు పౌర్ణమిలలో ఒక్కొక్క నక్షత్రంతో చంద్రుడు కూడి ఉంటాడు. ఆయా నక్షత్రాలను బట్టి ఆపౌర్ణమిని పిలుస్తారు. మాఘ నక్షత్ర యుక్త పూర్ణిమను మాఘీయని, అలాగే ఫాల్గుణీ, చైత్రీ, వైశాఖీ, జ్యేష్ఠీ, ఆషాఢీ, శ్రావణీ, భాద్రపదీ, ఆశ్వయుజీ, కార్తీకీ, మార్గశీర్షీ అనే పేర్లతో పిలువబడేవి హిందువులకు పన్నెండు పర్వాలు. భోగ్య అర్హమైన శుక్లపక్షం వెన్నెల ఊరికే పోకుండా మన పెద్దలు శుక్ల పక్షంలోనే పండువలు అధికంగా ఏర్పరి చారు. దశావతారాల్లో ఒకటైన కూర్మావతారం, మహా భక్తుడైన హన్మంతుడు, మానవ ప్రపంచంలో మహనీయుడైన గౌతమ బుద్ధుడు పౌర్ణమిల యందే జన్మించారు. ఇక మాఘ పూర్ణమి విషయానికి వస్తే...మఘ నక్షత్రంలో చంద్రుడు పదహారు కళలతో ప్రకాశించే దినమే మాఘ పౌర్ణమి. దీనిని మహామాఘి అని పంచాంగ కర్తలు అంటారు. పార్వతీ దేవి ఈదినముననే ప్రాదుర్భవించినదని పురాణాధారం. దక్షప్రజాపతికి దక్షిణావర్తపు శంభాకారపు పద్మ ఆకారాన్ని ధరించిన సతీదేవి హస్తస్పర్శతో కన్యగా మారిన రోజే మాఘ పౌర్ణిమ. కావేరీ ఉత్తరాన స్వామిమలపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామి, తెలియని విషయాన్ని విద్యా వేత్తయైన తన తండ్రికి చెప్పిన దినమైనందున అక్కడ ఈరోజు ఉత్సవం జరుగుతుంది. మహామాఘి.నాడే జగద్గురువు ఆదిశంకరులు పంచాయతన పూజావిధిని ప్రారంభించారంటారు. మహా మాఘి అనబడే ఈ పర్వం పేరిటనే కుంభకోణంలో దాదాపు ఇరవై ఎకరాల వైశాల్యం కలిగిన ఒక కోనేరు ఉంది. తంజావూరు తెలుగు నాయక రాజులు ఆ కోనేటి చుట్టూ రాతి పావంచాలు, గట్టు చుట్టూ నలువైపులా పదహారు దేవళాలు కట్టించారు. అందులో విశ్వనాథ దేవాలయం ఒకటి. అది కోనేరు ఉత్తరాన ఉంది. ఆ ఆలయంలో శిలలపై గల శిల్పచిత్రాకృతులు ఉండగా, మాఘ పూర్ణిమ నాడు నవ నదులకు గొప్ప అర్చన జరు గుతుంది. మాఘపూర్ణిమ నాడు... కుంభకోణం లోని కోనేరులో గంగ, యమున, గోదావరి, సరస్వతి, నర్మద, కావేరి, కృష్ణ కుమారి, పయోష్ణిణి అనే నవ నదులు ప్రవేశిస్తాయని, అందుకే పౌర్ధిమ నాడు సదరు కోనేట్లో తైర్థికులు స్నానాలాచరించడం పరిపాటి. మఘ నక్షత్రాధిపతియైన బృహస్పతిని ఈనాడు పూజించాలని చెపుతారు. మాఘ పౌర్ణమి ద్వాపర యుగాది యని కొన్ని గ్రంథాలు చెపుతున్నాయి. ఈ పర్వదినం నాడు అరుణోదయ స్నానం, తిలపాత్ర కంచుక కంబళాది దానాలు చేయాలని, తిల హోమం, తిల దానం, తిలభక్షణం చేయాలని శాస్త్ర వచనం. అన్ని పౌర్ణమిల్లో కల్లా మహా మాఘి చాలా విశిష్టమైనది. మాఘ మాసంలో దేవతలు తమ సర్వ శక్తులు, తేజస్సులను జలాల్లో ఉంచుతారు. అందువల్ల మాఘ స్నానం చాలా గొప్పది. నది దగ్గరలో లేని వారు కనీసం చెరువులో గానీ, కొలనులోగానీ, లేక బావి దగ్గర గానీ స్నానం ఆచరించాలి. మాఘ స్నానం ప్రవాహ జలంలో చేస్తే అధిక ఫలితం. స్నానానంతరం సమస్త జీవరాశికి ఆధారమైన సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించాలి. వైష్ణవ, శివాలయానికి గానీ వెళ్లి దర్శనం



చేసుకోవాలి. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించడమే కాకుండా శక్తిమేరకు దాన ధర్మాలు చేయాలి. ఈ రోజున గొడుగు, నువ్వులు దానం చేస్తే విశేష ఫలం లభిస్తుంది. దీని వల్ల జన్మజన్మలుగా వెంటాడుతోన్న పాపాలు, దోషాలు నశించి, అశ్వమేథ యాగం చేసినంత ఫలితం దక్కుతుందని సాక్షాత్తు శ్రీ కృష్ణుడే ధర్మరాజులు వివరించినట్లు పురాణ కథనం. మాఘ పౌర్ణమి రోజున చేసే స్నానం, పూజలు, దానాలు వల్ల వ్యాధులు, చికాకుల నుంచి విముక్తి కలుగుతుంది. ఆ పుణ్య ఫలాల విశేషం కారణంగా ఉన్నత జీవితం లభిస్తుంది. మరణం అనంతరం కోరుకునే శాశ్వత స్వర్గలోక ప్రాప్తి కలుగుతుంది. "గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి, నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధింకురు" అనే శ్లోకం పఠిస్తూ స్నానం ఆచరించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నినాదం న్యూస్:** ఎంతో భవిష్యత్తు కలిగిన కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందటం ఎంతో బాధాకరమన్నారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందిత తండ్రి స్వర్గీయ సాయన్నతో నాకు సన్నిహిత సంబంధం ఉండేదని,ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్థులవడం, నందిత కూడా ఆకస్మికంగా ఫిబ్రవరి నెలలోనే మృత్యువాత పడడం అత్యంత విషాదకరమన్నారు.ఎంతో గొప్ప రాజకీయ భవిష్యత్ ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాదమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి,ఎమ్మెల్యే గాంధీ వ్యక్తం చేశారు.

### లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పట్ల మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె అకాల మరణం తనను కలచి వేసిందని, ఆమె కుటుంబ సభ్యులకు మిత్రులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గొప్ప భవిష్యత్ ఉన్న యువ నాయకురాలు లాస్య నందిత, ప్రజల మద్దతు తో ఎన్నికై ఇలా అర్థాంతరంగా మరణించడం చాలా విషాదకరం అని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


# అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి

### తెలంగాణ ప్రైవేట్ మెడికల్ డెంటల్ నర్సింగ్ కాలేజ్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.రెడ్డి డిమాండ్

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):** డిఎంఇ లో ఐ పవర్ కమిటీ చైర్మన్ గా, తెలంగాణ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ ( టి.ఎస్.ఎఫ్.ఆర్.సి) చైర్మన్ గా కొనసాగుతున్న రిటైర్డ్ జడ్జి ఎ. గోపాల్ రెడ్డి అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించి, ఆ పదవుల నుండి తొలగించి, ఇలాంటి అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ మేడ్చల్ డెంటల్ నర్సింగ్ కాలేజెస్ అసోసియేషన్ కార్యదర్శి జీ.వీ. రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రాంతానికి చెందిన, గత ప్రభుత్వ ముఖ్యమంత్రి అతి సన్నిహితులుగా ఉన్న గత పది సంవత్సరాల నుండి డి.ఎం.ఇ లో హై పవర్ కమిటీ చైర్మన్ గా కొనసాగుతూ, ఆగస్టు నుండి టి.ఎస్.ఎఫ్.ఆర్.సి చైర్మన్ గా కూడా నియమింపబడి రెండు పదవులలో కొనసాగుతున్నారని, ఎఫ్.ఆర్.సి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మనసటి మాసంలో ఈ రాష్ట్రంలోని ప్రైవేట్ పారామెడికల్ కళాశాలల యాజమాన్యాలు తమ కళాశాలల ఫీజు పెంపు విషయంలో చైర్మన్ కు రిప్రజెంటేషన్ చేయగా వారు కళాశాలల యాజమాన్యాల నుండి 25 లక్షల వరకు వసూళ్ళ అనంతరమే ఫైల్ అప్పటి ప్రభుత్వానికి ఫార్వర్డ్ చేయడం జరిగిందని అన్నారు. హై పవర్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు కాబట్టి మెడికల్, డెంటల్, నర్సింగ్ పారామెడికల్ కళాశాలల అప్రూవల్ రిపోర్ట్ ఫర్మార్డ్ విషయం లో సొసైటీ యాజమాన్యాల నుండి అనేక డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇలాంటి అవినీతి అధికారిని రెండు పదవుల నుండి తొలగించి అతని మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ, అతనికి సహకరించిన కంప్యూటర్ ఆపరేటర్ జి పావని పై చర్యలు తీసుకోవాలనివిజ్ఞప్తి చేశారు.

# తాడేపల్లి గూడెంలో 28న ఉమ్మడి సభ

### సభకు జనసేన-టిడిపి ముఖ్య నేతల రాక - భారీగా ఏర్పాట్లు..పరిశీలించిన నాదెండ్ల



ఏలూరు : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి బహిరంగ సభను ఈనెల 28న నిర్వహించనున్నారు. భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లును, ప్రాంగణాన్ని జనసేన నేత నాదెండ్ల మనోహర్ శుక్రవారం పరిశీలించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నేతలతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈనెల 28న ప్రత్తిపాడులో 21 ఎకరాల్లో ఉమ్మడి బహిరంగ సభ ఉంటుందని, రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ, జనసైనికులతో పాటు ప్రజలందరిని ఈ సభకు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఈ వేదికపై 175 నియోజకవర్గాల నుండి 500 మంది టీడీపీ - జనసేన నేతలు పాల్గొంటారని తెలిపారు. ఆరు లక్షల మంది ఈ సభలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని, రాజకీయ ప్రస్థానంలో ఈ సభ అద్భుతంగా ఉంటుందని అన్నారు. టీడీపీ- జనసేన కలయిక రాజకీయ లబ్ది కోసం కాదు.. భావి తరాల అభివృద్ధి కోసం అని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. జగన్ పరిపాలనపై విసిగిపోయిన ప్రజల గళాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వినిపిస్తారు.. పేదలకు పెత్తందార్లకు యుద్ధం అంటున్న సీఎం ఎందుకు ప్రజల సొమ్ముతో రెండు హెలికాప్టర్లు పెట్టుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. ఏ కారణంతో డబ్బులు వృధా చేస్తున్నారు.. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రతి పక్షాలను విమర్శించడానికి ఉపయోగించుకున్నారు అని నాదేండ్ల మనోహర్ ఆరోపించారు. 45 రోజుల్లో దిగిపోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాధనం వృదా చేస్తున్నారు అని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదేండ్ల మనోహర్ అని ఎద్దేవా చేశారు. రెండు పార్టీలు కలిసి నిర్వహించుకుంటున్న సభా వేదికపై అన్ని నియోజక వర్గాలకు చెందిన 500 మంది అతిథులు పాల్గొంటున్నారు.. తాడేపల్లిగూడెంలో జరగనున్న టీడీపీ- జనసేన బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి అని చెప్పుకొచ్చారు. తొలిసారి జరగబోతున్న సభకు లక్షల సంఖ్యలో కార్యకర్తలు హాజరు అవుతారు అని నాదేండ్ల మనోహర్ చెప్పారు. కేవలం ప్రధాని రక్షణ కోసం మాత్రమే రెండు హెలికాప్టర్లను ఉపయోగించాలని చట్టం ఉంది.. దీనిపై చట్టపరంగా పోరాడుతామని నాదేండ్ల మనోహర్ తెలిపారు. జనసేన ఔఅం లో భాగం.. అభివృద్ధి కావాలంటే కేంద్రం సహకారం అవసరం.. బీజేపీతో కలిసి వెళ్ళే విధంగా ఇంకా చర్చలు నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో ఇప్పటికే రెండు పార్టీలకు చెందిన అధ్యక్షుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని నాదేండ్ల మనోహర్ వెల్లడించారు. తాడేపల్లిగూడెం బహిరంగసభ ద్వారా .. రాష్ట్రానికి కూటమి అవసరం ఎంత ఉందో ముఖ్య నేతలు చెప్పాలనుకుంటున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు సీట్ల సర్దుబాటు అంశంపైనా స్పందించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# లాస్యనందిత మృతిపై విచారణ జరపాలి: బండి



**హైదరాబాద్:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు. యువ మహిళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు. ఎమ్మెల్యే లాస్య మరణం రోడ్డు ప్రమాదం వల్లనే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని వెల్లడించారు.

## అగ్రం పహాడ్ అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు...



**పరకాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :**
ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క - సారక్క అమ్మవార్లను శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు రావడంతో బి ఆర్ ఎస్ శ్రేణులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు పూజారులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన చర్చి ప్రారంభోత్సవ వేడుకలు



**పరకాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :**
పరకాల పట్టణ కేంద్రంలో సిఎస్ఐ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శుక్రవారం 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వర్తించడమే కాకుండా పరకాల లో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ సెంట్ పౌల్స్ చర్చి (దేవాలయం) ను కరీంనగర్ అధ్యక్ష మండలం రెవ,, బిషప్ రూబెన్ మార్క్ తండ్రిగారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంతి చంద్రమౌళి కాంగ్రెస్ పట్టణ నాయకులు మడికొండ సంపత్,మడికొండ చంగల్, బొచ్చు ఆనంత్ ఒంటేరు సుధాకర్, బోచ్చు మహేష్, బోచ్చు మహేందర్, బొచ్చు వినోద్ ,బొచ్చు శ్రీధర్, బోచ్చు రవికుమార్ పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించిన కేసులో ఐదుగురికి 15 నెలల జైలు శిక్ష

**పరకాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :**
పరకాల పోలీస్ స్టేషన్ పరిధి భూమిని ఆక్రమించి గోడను ధ్వంసం చేసిన కేసులో ఐదుగురికి ఒక సంవత్సరం మూడు నెలల జైల్ శిక్ష మరియు పనేండు వెయిల ఐదు వందల జరిమానా పరకాల కోర్టు మెజిస్ట్రేట్ శాలిని విధించారు శుక్రవారం పరకాల సీఐ రవి రాజు కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్ళితే పరకాల పురపాలక సంఘం సీతారాంపురం గ్రామానికి చెందిన నల్లెల లింగమూర్తి యొక్క ఇంటి హద్దు భూమిని ఆక్రమించి గోడను ధ్వంసం చేసినందుకు మైక మోగిలయ్య. మైక బిక్షపతి . మైక రమేష్. మైక సూరమ్మ. మైక ఉమ. ఐదుగురి పైన పరకాల పోలీసు వారు 2016 సంవత్సరం లో క్రైమ్ నెంబర్.228/2016 %బ%/ సెక్షన్.447,427 %తీ/ష% 34 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. విచారణ జరిపి ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్టు కు పంపగా పరకాల మెజిస్ట్రేట్ సాక్షులను విచారించిన ఆనంతరం నిందితులు ఐదుగురి కి ఒక సంవత్సరం మూడు నెలల కటిన కరగర జైల్ శిక్ష మరియు పనెండు వేయిల ఐదు వందల జరిమానా విధించినారు సాక్షుల ను విచారణలో పబ్లిక్ ప్రాసక్యూటర్ అర్ద కుమార్ సాక్షుల ను సక్రమంగా కోర్టు ప్రవేశ పెట్టి నిందితులకు శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వహించిన కోర్టు కానిస్టేబుల్ సిలివెరు బాబు ని పరకాల సిఐ రవిరాజు అభినందించారు.

## మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన రహదారికి మరమత్తులు

### -శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని మడికొండ లోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సమేత సీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రధాన రహదారి కృంగటంతో శుక్రవారం రోడ్డు మరమ్మతుల గురించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, ప్రధాన ఆలయంలో ప్రవేశించి అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించి ఆశీర్వచనం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈవో కార్యాలయంలో గుడి ప్రణాళిక మ్యాప్ పరిశీలించి సూచనలు, సలహాలు చేసి ఆలయ పరిసర ప్రాంతాలను, నిత్య అన్నదాన సత్రాన్ని పరిశీలి%శీ%చినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, కాజీపేట మండల నాయకలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్,ఈవో, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడ్ గ్రామంలోని శ్రీ సమ్మక్క, సారక్క అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జ్యోతి



దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల

# వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్ ):**
పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తునఎన్నికల ఎక్స్ పెండించర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి , జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీలకులకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేకాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబందించిన రిజిస్టర్ల నిర్వహణ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, కోపరేటివ్, లీడ్ బ్యాంక్,





ఎక్సైజ్, ట్రాన్స్కో, పోలీస్, కోపరేటివ్, ట్రెజరీ, ప్లానింగ్ అధికారులతో కలసి పని చేయాలన్నారు. ఎన్నికల విధులలో భాగంగా వివిస్టి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి సి, వి ఎస్ టి, తదితర కమిటీలు పనిచేస్తాయన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు, ఎంసీఎంసి సభ్యులు శేషాచార్యులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దీవెనలతో రాష్ట్రం సురక్షితం ఎమ్మెల్యే రేవూరి

**పరకాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :**
అమ్మవార్ల దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం,కంటాత్మకూర్ మినీ మేడారం జాతర శ్రీ సమ్మక్క-సారక్క వన దేవతలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ,బెల్లం,సమర్పించి అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే రాకతో. జాతర కమిటీ చైర్మన్ రాయిడి రాజిరెడ్డి ,వైస్ చైర్మన్ బారాబరి వెంకటస్వామి,గ్రామ కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు,అలాగే జాతరలో అందుతున్న వైద్య సదుపాయల గురించి అక్కడ ఉన్న అడిగి తెలుసుకున్నరూ,గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందన్నారు. అమ్మవార్ల దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని



కోరుకున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమం లో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత - మల్లారెడ్డి,గ్రామ కార్యనిర్వాహక అధ్యక్షులు పొన్నం మహేందర్, కంటాత్మకూర్ రాజు,కోశాధికారి బొమ్మకంటి విజేందర్,జాతర కమిటీ సభ్యులు,కంటాత్మకూర్ గ్రామా కమిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు..

పరకాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :
నడికూడ మండల కేంద్రంలో రైతులకు విత్తనాలపై అవగాహన కల్పిస్తూ,పెట్టుబడులు తగ్గి,అధిక దిగుబడులు నాణ్యమైన విత్తనాల ఎంపిక ఎంత ముఖ్యమో,శుద్ధి చేసిన విత్తనాన్ని నాటుకోవడం కూడా అంతే ముఖ్యమని ఎస్సార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థినిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనశుద్ధి వల్ల నేల ద్వారా వచ్చే పురుగులు,తెగుళ్ళ నుండి పంటను కాపాడుకోవచ్చు అని ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అన్ని రకాల పంటలకు చీడపీడలు సమస్య అధికం అవుతుండడంతో తెగుళ్ళను, పురుగులను నియంత్రించడానికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు నాణ్యమైన విత్తనాలను సేకరించినప్పటికీ, విత్తడానికి ముందే విత్తనశుద్ధి చేయడం ద్వారా విత్తనం,నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళు, పురుగులను తక్కువ ఖర్చుతో సమర్థవంతంగా నిరోధించవచ్చని తెలియజేస్తున్నామనీ కూలీల పై పెట్టె ఖర్చును తగ్గించుకోడానికి తోడ్పడుతుందని కాబట్టి రైతులు తప్పకుండా విత్తన శుద్ధి




చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యార్థినిలు శ్రీలత, శరణ్య,భవాని,సింధూ రావు, గాయత్రి,జోష్న,రైతులు పాల్గొన్నారు.

## రైతులపై మోడీ ప్రభుత్వ కాల్పులను ఖండించండి

### అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు

**కేసముద్రం, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
పంజాబ్, హర్యానా బార్డర్లో బటిండా జిల్లా ఖనౌరి వద్ద శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్న రైతాంగం పై బిజెపి నాయకత్వంలో కేంద్రం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్లతో, టియర్ గ్యాస్ గోళాలతో విచ్చలవిడిగా జరిపిన కాల్పులతో అనేకమంది రైతులు గాయపడ్డారు. శుభకరన్ సింగ్య అనే యువరైతు మరణించాడు. పోలీసుల పాషనిక చర్యను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్. కె ఎం జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేసముద్రం లో కేంద్ర ప్రభుత్వము పై నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరిపడం ద్వారా తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుందని అన్నారు. రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తారని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి అమలు పరచకుండా తిరిగి చర్చల పేరుతో




మభ్యపెడుతుందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమిస్తున్న రైతాంగం పై దాడుల ద్వారా అణిచివేయాలని చూస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతాంగ డిమాండ్లపై కేంద్రం ఇచ్చిన రాత పూర్వ హామీని అమలు చేయాలని రైతాంగం పై దాడులు, మారణకాండను ఆపు చేయాలని, ఖచౌరి కాల్పులకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జిలకర బాబు, నూకల లింగస్వామి, పబ్బతి సాగర్, బట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట బిజెపి సంకల్ప యాత్రకు తరలిరావాలి

### బిజెపి మండల అధ్యక్షుడు పంజాల దేవరాజు గౌడ్

**కేసముద్రం ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
ఈనెల 28న జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో నిర్వహించే సంకల్ప యాత్రకు కలిసి కదులుదాం మరోసారి మోడీని గెలిపిద్దాం యాత్ర విజయవంతం కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు పంజాల దేవరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఇనుగుర్తి లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ యాత్ర పార్టీ అగ్ర నాయకులు హాజరవుతు న్నారని,దీనికి 28న అధిక సంఖ్యలో మండలం నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి విజేందర్,సీనియర్ నాయకులు



కాల్సాని ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాగుల రాజేష్,పోలేపల్లి వెంకటేశ్వర్లు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బలవన్మరణానికి పాల్పడ్డ యువకుడు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్ ):**
మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు - ఇందిరమ్మ కాలనీలోని సుభాష్ నగర్ కు చెందిన సీదా ఆనంద్ కుమారుడు అఖిల్ (22) బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సమస్యల కారణంగా ఇంట్లో ఉరి వేసుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. విషయం



తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు... అఖిల్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భాస్కర్ రావు వెంట 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు, అన్నెబోయిన మట్టయ్య , షేక్ ఫయాజ్, కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని జేఆర్ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకులు ఎం డి అంకూస్ కుమారుడి వివాహా మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పర్వతగిరి మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ ఎంత పెరిగిన పుస్తకానికి సాటి రాదు


### -సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత వారాల ఆనంద్



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయాన్ని ప్రముఖ సాహితీవేత్త రాష్ట్ర సాహితీ అవార్డు గ్రహీత వారాల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి గ్రంథాలయం ఉండడం ఈ గ్రంథాలయం లో చదివిన విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం ఎంతో మంచి పరిణామం అన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగిన పుస్తకాలకు అది సాటిరాదన్నారు. గ్రంథాలయంతో తనకు 30 సంవత్సరాల అనుబంధం ఉందని అన్నారు. తను రచించిన సేకరించిన కొన్ని పుస్తకాలను ప్రజా గ్రంథాలయా నిర్వాహకులకు అందించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సంబంధం అవుతూనే సమాజం పట్ల అవగాహనకు సాహిత్యం పట్ల అభిరుచిని ఏర్పరచుకోవాలన్నారు. గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను అందించినందుకు గ్రంథాలయ నిర్వాహకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య డాక్టర్ తిరుపతి, తాళ్ల వీరేశం మెట్టు సురేందరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్):**
ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు.. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని ఉద్యోగ అవకాశాలని పొందాలని కోరారు.

## రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

**కోదాడ, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుందని రేషన్ డీలర్లు ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలకు బియ్యాన్ని అందించాలని అనంతగిరి తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. అనంతగిరి మండలంలోని రేషన్ దుకాణాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన రేషన్ దుకాణానికి సంబంధించిన పలు విషయాలను రేషన్ డీలర్ అంతయ్యను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్ప డవద్దని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని తినడానికి వినియోగించుకోవాలని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేయకూడదని ఆయన కోరారు.

## బీజేపీ విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విజయాన్ని కాంక్షిస్తూ బిజెపి పార్టీ తలపెట్టిన విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి కోరారు శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్లో విజయ్ సంకల్ప యాత్ర కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలు బిజెపి కాంగ్రెస్ మధ్య ఉంటాయని ఆయన తెలిపారు. దేశం మొత్తం మోడీ పాలన కోరుకుంటుందన్నారు. మూడవసారి ఖాయమని ఆయన అన్నారు ఎన్డీఏ మొత్తం 400 స్థానాలు గెలుచుకుంటుందని అందులో బిజెపి 370 స్థానాలు ఆయన అన్నారు. ప్రతి బూతు నుండి 370 ఓట్లు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు ఈనెల 29న నియోజకవర్గంలో విజయ సంకల్ప యాత్ర మిర్యాలగూడ నియోజకవర్గం తుంగపాడులో మొదలవుతుందని అదే రోజు రాజీవ్ చౌక్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు,కట్టెపాక సాంబయ్య,నియోజకవర్గ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, మహిళా కార్యవర్గ సభ్యులు కొండేటి సునీత, రాష్ట్ర దళిత మోక్ష అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్, మచ్చ ఏడుకొండలు మడుపు శ్రీనివాస్, బిజెపి నాయకులు పులి విద్యాసాగర్, జానకిరామ్ రెడ్డి, బంటు సైదులు హనుమంత రెడ్డి తదితరులున్నారు.

## ఎంపీడీవో ఇందిర సేవలు చిరస్మరణీయం




**నూతనకల్ ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
గత ఐదు సంవత్సరాలు మండల ఎంపీడీవోగా సేవలందించిన మేడి ఇందిరా యాదాద్రి జిల్లా మేటాకొండూరు మండలం పదవి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ లో ఎంపీడీవో మేడి ఇందిరకు ఆత్మీయ వీడుకోలు ఏర్పాటు చేశారు. ఎంపీపీ భూరెడ్డి కళావతి మాట్లాడుతూ ఉద్యోగస్తులు బదిలీలు సర్వసాధారణమని వారు పనిచేసే చోట ప్రజలకు చేసిన సేవలు చిరస్మనీయంగా గుర్తింపు పోతారని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని హరితహారం లో చెట్లు పెంపకానికి చాలా కృషి చేశారని అధికారులను, పంచాయతీ కార్యదర్శులకు నొప్పించకుండా మండల ప్రజా పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యాలయంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీడీవో సునీత ,ఎంపీటీసీ, తాజా మాజీ సర్పంచ్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, ఆత్మీయ వీడ్కోలు సమావేశం పలికారు.

## పాము కాటుతో చిన్నారి మృతి

### -కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు





**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
పాముకాటుతో ఐదేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సతీశ్ ,స్వాతి ల చిన్న కుమార్తె మైథిలి గ్రామంలోని ఒక ఇంట్లో పని చేసేందుకు వెళుతున్న నాయనమ్మ చంద్రమ్మతో పాటు వెళ్ళింది. ఈ క్రమంలో పని చేస్తున్న ఇంట్లో ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారిని అకస్మాత్తుగా పాము కాటు వేయడంతో హుటాహుటిన కోదాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. చిన్నారి మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం!



**. కోదాడ టౌన్, ఫిబ్రవరి23( నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వ బలగాలు పంజాబ్, హర్యానా బోర్డర్లో రైతాంగ ఉద్యమకారులపై జరిపిన దాడిలో రైతు మృతి చెందిన నేపథ్యంలో దీనికి నిరసనగా శుక్రవారం కోదాడలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నదని, ఢిల్లీ, పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతాంగం పై కేంద్ర ప్రభుత్వం అత్యంత పాతవికంగా పోలీసు మిలిటరీ చేత రైతులను దేశద్రోహులుగా చూస్తూ వారిపై దాడి చేయడం కాల్పులు జరపడం అత్యంత దారుణమని అన్నారు. ఈ కాల్పుల్లో పంజాబ్ కు చెందిన శుభకరణ్ సింగ్ అనే యువరైతు మృతి చెందాడు. గత ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో మద్దతు ధరకు చట్టబద్ధత, స్వామినాథన్ కమిటీ సిఫార్సులాంటి తదితర అనేక మైనటువంటి హామీలను అమలు చేయకుండా రైతులను ప్రజలను మభ్యపెడుతు మోసంచేస్తున్న సందర్భంగా తిరిగి రైతాంగం రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వారిపై తీవ్రమైన దాడి జరపడం ఎక్కడికక్కడ వారిని చిత్రహింసలు గురి చేయడం వారిపై భాష్పవాయుగోళాలు ప్రయోగించడం చాలా దుర్మార్గమన్నారు. ఇకనైనా మోడీ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణలు చెప్పి రైతాంగానికి ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో దేశవ్యాప్త రైతాంగ తిరుగుబాటులో మోడీ ప్రభుత్వం కొట్టుకపోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఉదయగిరి, సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి

### -సమీక్ష సమావేశంలో

### జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్)**
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి,పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో సజావుగా జరిగేందుకు ప్రతిష్టాత్మకమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ డిఎస్పీ . వెంకటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ , జిల్లాలోని సిఐలు,ఎస్సైలు డిస్టిక్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మన ఓటు మన దేశం కోసం

### అర్బన్ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్) :**
మాత రాజ్యలక్ష్మి మందజీ దేశం కోసం మోడీ ధర్మం కోసం బిజెపి, ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే సంకల్పంతో ఈ నెల 12 తారీకున తమిళనాడు మధురై నుండి బుల్లెట్ బండి పై యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర పూర్తిగా 65 రోజులు,15 రాష్ట్రాలు,21000 కిలోమీటర్లు ఉంటుందని 18 ఏప్రిల్ ఢిల్లీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇందూర్ నగరానికి చేరుకున్న మాతాజీ ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్వాగతం పలికి వారిని సన్మానించారు. అనంతరం వారికీ మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ ఈ రోజు దేశమంతా,పార్టీలకు అతితంగా అందరూ మోడీ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని, భారతదేశన్ని విశ్వ గురువుగా నెలబెట్టే సత్తా కేవలం మోడీ కి, బిజెపి పార్టీకే ఉందని, మోడీ కి బిజెపి కి ఓటు వేస్తె దేశానికి మన ధర్మానికి ఓటు వేసినట్లే అని, కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం మాత రాజ్యలక్ష్మి మందజీ తలపెట్టిన బుల్లెట్ యాత్ర విజయవంతంగా సాగాలని కోరారు. మాతజీ గురించి మాట్లాడుతూ వారు సుప్రీం కోర్ట్ న్యాయవాదులుగా ఉంటు ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు సాధింది ఒక సాద్వి గా దేశానికి సేవచేస్తూ, దేశం ధర్మ మార్గంలో నడవాలంటే కేవలం నరేద్రమోడీ బిజెపి తోనే సాధ్యం అని నమ్మి ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యాత్ర నిర్వహిస్తున్న వారికీ, వారి బృందానికి ప్రతేక ధన్యవాదములు తెలియజేస్తూ, ప్రజలందరి ఆకాంక్ష అయినా మోడీ సర్కార్ కేంద్రంలో తప్పకుండ వస్తుంది అని ధీమా వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలొ బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, సుప్రీం కోర్ట్ న్యాయవాదులు గురుజీ ఆనంద్ బట్టికిరి, హరీష్ రెడ్డి, భాస్కర్, కిరణ్, రోషన్ లాల్ భోర, అల్లాడి రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధిగా ఎడ్ల రమేష్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మిర్యాలగూడకు చెందిన దళిత నేత ఎడ్ల రమేష్ ను నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం సంఘ బృందావన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఎడ్ల రమేష్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి అభినందించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రతన్ సింగ్ నాయక్, కొండేటి సరిత శేఖర్ తదితరులు ఉన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి



**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):** డీఎస్సీ 2008 అర్హత సాధించిన అభ్యర్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కలిసి పలువురు 2008 డీఎస్సీ అభ్యర్థులు వినతిపత్రాన్ని అందజేశారు. అర్హత పొందిన అభ్యర్థులకు ఉద్యోగం కల్పించాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చిందని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు తమ సమస్యలను మొరపెట్టుకున్న పట్టించుకోలేదని కొత్తగా ఏర్పాటు అయినా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎల్విఆర్, పల్లా.వెంకన్న, సర్విశెట్టి వెంకట్, నాగరాజు, రాజశేఖర్, వరలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## 17 ఎంపీ స్థానాలు గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారట





### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్) :**
తెలంగాణలోని 17 ఎంపీ సీట్లను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. బిజెపి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా జడ్చర్లలో శుక్రవారం నిర్వహించిన రోడ్ షోలో ఆమె పాల్గొని మాట్లాడారు.మహబూబ్ నగర్ జిల్లాలో జోరందుకున్న బీజేపీ బీజయ సంకల్ప యాత్ర బాలానగర్, రాజాపూర్ మీదుగా జడ్చర్లకు చేరిన బీజేపీ విజయ సంకల్ప యాత్ర జడ్చర్ల లో పాటల మోతలు,బ్యాండ్ మేళాలు, డప్పు క్లాళాకారుల ఆటపాటలు, భారీ బైక్ ర్యాలీతో విజయ సంకల్ప యాత్ర కు సాదర స్వాగతం పలికారు.భారీగా తరలివచ్చి బీజేపీ విజయ సంకల్ప యాత్రకు సంఘీభావం తెలిపిన జడ్చర్ల వాసులు, బీజేపీ కార్యకర్తలుజై బీజేపీ, జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన జడ్చర్ల పరిసర ప్రాంతాలుజడ్చర్ల అభివృద్ధి కావాలంటే ఇక్కడ బీజేపీ జెండా ఎగరాలికరోనా పరిస్థితుల్లో ఏ దేశాన్ని ఆదుకున్నది ప్రధాని మోదీ నే దేశ ప్రజల కోసం మోదీ కరోనా టీకాలు తయారు చేయిస్తే కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తింది నిరుపేదలను కరోనా కష్టం కాలం లో ఆదుకున్నది మోదీ నే నిరుపేదలు, రైతుల కోసం అలోచించి ఎన్ని పథకాలు తెచ్చి ఆదుకుంటున్నది కేంద్రం లోని మోదీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మహిళలకు లోన్స్ ఇస్తున్నది కేంద్రమే పుట్టిన బిడ్డకు పౌష్టిక ఆహారం మొదలు.. నిరుపేదలకు వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పేరుతో ఆదుకుంటున్నది మోదీ నేకాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదు17 ఎంపీ స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ హామీలు అమలు చేస్తుందంట,రాహుల్ గాంధీకి ప్రధాని అయ్యే స్థాయి లేదు, అయోధ్య లో రామ మందిరం నిర్మాణం జరిగింది అంటే రామరాజ్యం రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కోశాధికారి బండారి శాంతి కుమార్, నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షికి తిరుపతి ప్రసాదం



**ఆర్మూర్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
ఆర్మూర్, గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని అలాగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీబొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీఆకుల లలిత రాఘవేందర్,తో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఇచ్చి శాలువాతో సన్మానించిన మాజీ జిల్లాసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అర్గుల్ గోర్త రాజేందర్,

## ప్రభుత్వ ఉద్యోగి ఆవేశానికి యాచకుడు బలి



**ఆర్మూర్, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్):**
ఆర్మూర్, పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర జరిగిన సంఘటన. ట్రాఫిక్ సిగ్నల్ పడగానే కార్లు ఆగగానే యాచకుడు కారు ముందటి అద్దాలను తుడిచి ఐదు పది అడుక్కొని జీవనం కొనసాగించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అదే సమయంలో సాయంకాలం ట్రాఫిక్ సిగ్నల్ దగ్గరికి మెండోరా మండలంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్, పనులను ముగించుకుని ఆయన కారుపై ప్రయాణం చేస్తూ వస్తు ఉండగా మామిడిపల్లి చౌరస్తా వద్ద సిగ్నల్ పడగానే కారును ఆపుకోగా యాచకుడు వెళ్లి ఆ కారు యొక్క అద్దం తుడిచి డబ్బులు అడగగా ఇవ్వలేక వెళ్తూ ఉండగా యాచకుడు ఆ యొక్క కారు వెంబడే పరిగెత్తగా ఆవేశం పెంచుకున్న ఉద్యోగి కారులో నుంచి దిగి యాచకునితో వివాదం పెట్టుకుని కాలుతోతన్నగా యాచకుడు పడిపోగా అదే మార్గం గుండా వస్తున్న టిప్పర్ వాహనం వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే యాచకుడు మరణించాడని కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని ఆర్మూర్ ఎస్ హెచ్ఓ రవికుమార్, విలేకర్ల సమావేశంలో తెలిపారు.

## గోవింద్ పేట్ను విజిట్ చేసిన ఎంపీడీవో



**ఆర్మూర్, ఫిబ్రవరి 23( నినాదం న్యూస్):**
ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామాన్ని కొత్తగా వచ్చిన ఎంపీడీవో సాయిరాం, సందర్శించారు. గ్రామపంచాయతీ చేస్తున్న పనులను శానిటేషన్ మురికి కాలువల నిర్వహణ త్రాగునీటి ట్యాంకులను పరిశీలించారు. సర్పంచుల పదవీకాలం పూర్తయిపోయినందున మళ్లీ సర్పంచులు వచ్చేవరకు గోవింద్ పెట్ గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియమించబడిన డిప్యూటీ ఎమ్మార్వో గ్రామ సెక్రెటరీ ప్రజలకుఏలోటు రాకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని అన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని నర్సరీకి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ ఎమ్మార్వో, పంచాయతీ సెక్రెటరీ సుకన్య, పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాసం వేడుకలు

**చింతపల్లి, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
మండలంలోని గొడకొండ్ల గ్రామంలో ఉన్న ఒకటి, రెండు అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్ వైజర్ జ్ఞానేశ్వరీ చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అంగన్వాడి ఉపాధ్యాయులు యాదమ్మ, లీలావతి, హెల్పర్లు లక్ష్మమ్మ, ఎల్లమ్మ, చిన్నారుల తల్లులు ,తదితరులు పాల్గొన్నారు

## కమనీయం రమనీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**-గోవింద నామస్మరణతో మారుమ్రోగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం**

**-స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు...**



**జమ్మికుంట ఫిబ్రవరి 23:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కమనీయం కడు రమనీయంగా వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామివారి తిరు కల్యాణానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు రాధిక దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు,కౌన్సిలర్ జుగురు సదానందం దంపతులు ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా ఆలయ అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో ప్రశాంతంగా సమ్మక్క సారక్కల జాతర

**-సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు**

**-ఉత్సవ కమిటీ సభ్యులు పాడి ఉదయనందన్ రెడ్డి**



**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
తెలంగాణలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వనదేవతలు సమ్మక్క సారలమ్మ జాతరను వీణవంక మండల కేంద్రంలో భక్తులు ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకుని ప్రశాంతంగా జరిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఉత్సవ కమిటీ సభ్యులు పాడి ఉదయనందన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కుంభమేళా గా అతిపెద్ద పండుగ మేడారం సమ్మక్క సారక్క జాతర అని అందులో భాగంగా వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారం గా సమ్మక్క సారలమ్మ పిలవబడే జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాకుండా మహారాష్ట్ర ఛత్తీస్గడ్ నుంచి వచ్చి వీణవంకలోమొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల ఆశీర్వాదం పొందుతారని అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గత సంవత్సరం కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ ఈ సంవత్సరం ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటన లు జరగకుండా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారనీ ఈ జాతర విజయవంతం కావడానికి సహకరించిన కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్జి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు అన్ని రకాలుగా బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం ఎలాంటి సంఘటనలు జరగకుండా జాతరను సజావుగా సాగించిన పోలీసు సిబ్బందికి, జాతర కమిటీ సభ్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రతి సంవత్సరం ఇలాగే శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జాతరను నిర్వహించుకోవాలని వీణవంక మండల ప్రజలను ఆయన కోరారు. వీణవంక నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులందరికీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదం మెండుగా ఉండాలని ప్రతి ఏటా కూడా ఇలాంటి సహకారమే అందరూ అందించాలని పాడి ఉదయానందన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శనగర్ బాధితులకు గృహోపకరణాలు అందజేసిన కాంగ్రెస్ నేతలు

**-రాష్ట్ర బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ లో రెనీ హస్పిటల్ ప్రక్కన 20వ తేదీ నాడు అగ్నిప్రమాదం జరిగి దాదాపు 17 పూరిళ్లు మంటల్లో కాలిపోయాయి, విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఘటన స్థలానికి చేరుకుని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని, ఆ పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను పరామర్శించి వారిని ఆదుకోవాలని, వారికి కావాల్సిన సామాగ్రి అందజేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు కి అంజన్ కుమార్ కి ఆదేశించిన మేరకు నేడు బాధితులకు లక్ష రూపాయలు విలువచేసే స్టీల్ రేకులను మాజీ కార్పొరేటర్ నడిపెల్లి అశోక్ రావు పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ గారితో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ భువనగిరి శ్రీనివాస్లిహాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు చెప్పిన ప్రకారంగా రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి మంత్రి హామీ ఇచ్చినారని వారికి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ సరిళ్ళ ప్రసాద్ అడ్వకేట్ కొమురయ్య గౌరీశెట్టి రాంబాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సమ్మక్క, సారలమ్మను దర్శించుకొన్న జివి రామకృష్ణ రావు

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):**
మానకొండూర్ మండలం కొండ పల్కల గ్రామంలో సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లిం చుకున్న బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షు లు జి వి రామకృష్ణారావు ఈ జాతరలో వీరితోపాటు జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, రొడ్డ పృథ్విరాజ్, ఎంపిటిసి గట్టు శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, మాజీ ఎంపిటిసి శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



# నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వనదేవతలే కాంగ్రెస్‌కి స్ఫూర్తి

- ప్రజల ఆశీర్వాదంతో ప్రజా పాలన కొనసాగిస్తున్నాం
- అక్రమ భూ దందాలు అన్ని బయటపెడతాం
- వనదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
తెలంగాణలో ప్రజా పాలన నడుస్తుందని ప్రజా వ్యతిరేక పాలన అందించిన గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని జూపాక వీణవంక లో కొలువై ఉన్న వన దేవతలు సమ్మక్క సారలమ్మల ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ తో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం వారు అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్‌పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో పేదల భూములను గుంజుకుని భూదందాలు చేసిన వ్యక్తుల బండారం త్వరలోనే బయటపెడతామని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని మొక్కుకున్నట్లు తెలిపారు.తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందని అందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని అన్నారు. సమ్మక్క సారలమ్మల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు పడి పాడిపంటలతో, పిల్లాపాపలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొంతమంది పని కట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని వాళ్లు వాళ్ళ పద్ధతులు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని మంత్రి ప్రభాకర్ అన్నారు. యువ నాయకుడు ప్రణవ్ ఆధ్వర్యంలో వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ఐకమత్యంతో పనిచేసి ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి హుజురాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు వీణవంక మండల అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి ఎండి సాహెబ్ హుస్సేన్ జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్ కసుబోజల వెంకన్న ఎగ్గని శ్రీనివాస్ ఏంటి సలీం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను చింపడం హేయమైన చర్య

- కవ్వింపు చర్యలకు పాల్పడితే కేసులు పెట్టాల్సి ఉంటుంది
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకాల అనిల్



**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
ఆదివాసి అడవి బిడ్డలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను రాత్రి సమయంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చింపడం హేయమైన చర్యని జమ్మికుంట మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతకాల అనిల్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు సంబంధించిన ఫ్లెక్సీలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ పరిధిలోని కేశవాపురం రోడ్డులో ఏర్పాటు చేసుకోగా గురువారం రాత్రి 8 గంటలకు తర్వాత కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టడానికి కవ్వింపు చర్యలకు పాల్పడుతూ ఫ్లెక్సీలు చింపడం జరిగిందని పాతకాల అనిల్ తెలిపారు. మా మంచితనాన్ని చేతగానితనం అనుకుంటే సరైన సమయంలో సరైన రీతిలో బదులు తీర్చుకుంటామని ఈ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ఎవరు ఫ్లెక్సీలను చింపినారో గుర్తించి మా నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు వారిపై కేసులు నమోదు చేస్తామని అనిల్ ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఆయన అన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

**వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి సారె చీరె సమర్పణ**



**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో కులువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా తిరు కళ్యాణాన్ని శుక్రవారం నిర్వహించగా జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఓడిబియ్యం చీరే సారే లను వాసవి వనిత క్లబ్ సభ్యులు సమర్పించారు. సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న తిరు కళ్యాణాన్ని వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఓడి బియ్యంతో పాటు చీరే సారే అందించామని కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ దీవెనలతో ప్రజలంతా ఆయురోగ్యాలతో ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్**



**జమ్మికుంట ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
సమ్మక్క సారలమ్మ దేవతల దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ జమ్మికుంట మండలంలోని వావిలాల, తనుగుల గ్రామాలలోని సమ్మక్క సారలమ్మ దేవతలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ దర్శించుకుని అమ్మ వార్లకు ముక్కులు సమర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వనదేవతల పండగ అయిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాతర కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల అనుగ్రహం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగానే ముందుకు వెళుతుందని, ప్రజల సమస్యలు తీర్చేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. మన దేవతల అనుగ్రహం వల్ల ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పీ.సి.సి. మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసబోజుల వెంకన్న సుంకరి రమేష్, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సదానందంతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దగ్ధమైన గుడిసెల బాధితులకు పరామర్శ

**-చేతులెత్తి నమస్కరించిన బాధిత కుటుంబాలు**


**-ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరిన బండి సంజయ్**



**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):**
అగ్ని ప్రమాదంలో గుడిసెల దగ్ధమై సర్వస్వం కోల్పోయిన వడ్డెర బాధిత కుటుంబాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈరోజు పరామర్శించారు. దగ్ధమైన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సంజయ్ వద్దకు వచ్చి తాము సర్వస్వం కోల్పోయామని వాపోయారు. కష్టపడి దాచుకున్న బంగారంతోపాటు ఉపాధి కల్పిస్తున్న యంత్రాలను, వాహనాలు సైతం అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయని వాపోయారు. తినడానికి తిండి లేని పరిస్థితుల్లో తమకు తాత్కాలిక బసను కల్పించడంతోపాటు భోజన వసతిని మీరే బండి సంజయ్ కల్పించారని, నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి అందించారని పేర్కొన్న బాధితులు మీకు రుణపడి ఉంటామని బండి సంజయ్ కు చేతులెత్తి నమస్కరించారు. కోల్పోయిన గుడిసెలను మళ్లీ వేసుకోవాలనుకుంటున్నామని, ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. గుడిసెలు వేసుకుని తిరిగి జీవనాన్ని కొనసాగించేందకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అనంతరం బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, కరీంనగర్ లో గత రెండు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని వడ్డెరలు నివసిస్తున్నరు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు బయలుదేలోరిన వెళ్లిన సమయంలో వారు నివాసం ఉంటున్న గుడిసెలన్నీ సిలిండర్ పేలి దగ్ధమయ్యాయి. నిత్యావసర వస్తువులు, దాచుకున్న గోల్డ్ సహా సర్వస్వం కోల్పోయారు. విషయం తెలిసిన వెంటనే బీజేపీ పక్షాన వారికి అన్ని విధాలా సహాయ సహకారాలందించాం. వారికి తిరిగి గుడిసెలు వేసుకునేందుకు సాయం చేస్తాం. ఉపాధికి అవసరమైన యంత్రాలను కోల్పోయారు. వాటిని కూడా అవసరమైన మేరకు సమకూరుస్తాం. ప్రభుత్వం వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నా.అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):**
ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం తీవ్ర బాధాకరం అని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

**- కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా**



**జగిత్యాల ఫిబ్రవరి 23( నినాదం న్యూస్):**
ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల వరకుకు సంబంధించిన త్రైమాసిక సమీక్ష లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో సెప్టెంబర్ నుండి డిసెంబర్ మాసాల త్రైమాసికంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి 1400 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు 578 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 5683 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా రుణాల కింద 330 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 192 మందికి మంజూరు చేశామని తెలిపారు. పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ కింద ఇప్పటికే 252 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 586 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు 54.57 కోట్లు అందించామని తెలిపారు.సమావేశాలకు హాజరయ్యే సమయాలలో బ్యాంకర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైనా, ప్రభుత్వ శాఖల అధికారులైనా సమీక్ష సమావేశానికి రావొద్దని మందలించారు. జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీం లలో ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని అదనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజినల్ డిప్యూటీ హెడ్ ఆర్బీఐ ఎల్. డి. ఓ. సాయితేజ రెడ్డి, నాబార్డ్ డిడిఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాం ప్రసాద్, డిఆర్డీఓ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు సాయిబాబా , ఎఫ్ ఎల్ సీ. కోట మధు సూదన్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యకరమైన, రుచికరమైన వంట సహచరుడు : రైస్ బ్రాన్ ఆయిల్




ప్రస్తుత జీవనశైలి మరియు పని ఒత్తిళ్లు మన ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. బిజీ షెడ్యూల్ల మధ్య మన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడంలో మనం విఫలమవుతున్నాము. ఇది మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం వంటి అనేక వ్యాధులకు దారి తీస్తుంది. అదృష్టవశాత్తూ, మన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడం ఈ పరిస్థితులను చాలా వరకు నివారించవచ్చు. దీనికి మన ఆహార తయారీకి సరైన పరిమాణం మరియు వంట నూనె రకాన్ని ఎంచుకోవడం చాలా కీలకం. ఇంకా, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం మరియు యాంటీ ఆక్సిడెంట్లు వంటి నిర్దిష్ట పోషకాలతో కూడిన కొన్ని ఆహారాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అందువల్ల, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నిర్వహించడం, ఒత్తిడిని తగ్గించడం మరియు తగినంత నిద్ర పోవటం వంటి మొత్తం ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా అవసరం. ఒకే తరహా అంశాల కంటే సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం మొత్తం ఆరోగ్యం మరియు శక్తిని కాపాడుకోవడంలో కీలకం.

ఆహార ప్రాధాన్యతా అంశాలతో పాటు, వంటనూనె ఎంపిక కూడా ఆరోగ్య ఫలితాలను ప్రభావితం చేస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్ మెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీ మరియు మొత్తం ఆరోగ్యానికి దోహదపడే అనేక అంశాలను కలిగి ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయి నిర్వహణను పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. దాని లోని ప్రత్యేక అంశాల మేళవింపుతో, రైస్ బ్రాన్ ఆయిల్ ఇతర వంట నూనెల కంటే ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒరైజనాల్ మరియు రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఇతర పదార్థాలు మెరుగైన రీతిలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

## రైస్ బ్రాన్ ఆయిల్ యొక్క ఆరోగ్య ప్రయోజనాలు..

రైస్ బ్రాన్ ఆయిల్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రైస్ బ్రాన్ ఆయిల్ యొక్క కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: రైస్ బ్రాన్ ఆయిల్‌లో ప్లాంట్ స్టెరాల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి రక్తంలోని ఎల్డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇది గుండె జబ్బులు మరియు హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: రైస్ బ్రాన్ ఆయిల్‌లోని అధిక స్థాయి మోనోశాచురేటెడ్ మరియు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు రక్తంలోని లిపిడ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మరియు శరీరంలో మంటను తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది: రైస్ బ్రాన్ ఆయిల్ జీవక్రియను పెంచడానికి మరియు కొవ్వును కరిగించటానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది బరువు తగ్గించే ఆహారంలో ఉపయోగకరమైనదిగా ఉంటుంది.

మెదడు ఆరోగ్యానికి తోడ్పడుతుంది: రైస్ బ్రాన్ ఆయిల్‌లోని విటమిన్ %ఇ% మరియు గామా- ఒరైజనాల్ లు మెదడు మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. ఇది ముఖ్యంగా వృద్ధుల ఆహారంలో ఉండటం వల్ల వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు: రైస్ బ్రాన్ ఆయిల్‌లోని అధిక స్థాయి యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది ఆర్థరైటిస్, డయాబెటిస్ మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి కూడా రక్షిస్తుంది.

ప్రతి గృహిణి తమ ఇంటిని నిర్వహించేటప్పుడు పూర్తి కుటుంబ అవసరాలను తీర్చి ఆరోగ్య ప్రయోజనాలతో పాటుగా సౌలభ్యాన్ని కూడా సజావుగా మిళితం చేసే వంట నూనెల చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. వంట లో రైస్ బ్రాన్ ఆయిల్‌ని చేర్చుకోవడం వల్ల వంట చేసే విధానం మారిపోయిందనీ, ఇది వంటలకు ఆహ్లాదకరమైన రీతిలో తేలిక అనుభూతులను అందిస్తుందని, అదే సమయంలో వారి కుటుంబం మొత్తం ఆరోగ్యానికి సహకరిస్తుందని భావిస్తారు. వేయించిన ఆహార పదార్థాలకు కరకరలాడే చక్కటి ఆకృతిని కూడా రైస్ బ్రాన్ ఆయిల్ ఇస్తుంది. కుటుంబం యొక్క ఆరోగ్యంపై రాజీ పడకుండా సౌకర్యవంతమైన ఆహారాన్ని అందించడానికి ఇది ఎంతో సహాయపడుతుందని చాలా మంది గృహిణులు భావిస్తున్నారు. సుప్రసిద్ధ పోషకాహార నిపుణులు , డాక్టర్ మతీన్ అస్రార్, (పిహెచ్‌డి న్యూట్రిషనిస్ట్) మాట్లాడుతూ "వంటనూనెలు మన శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలు, కొవ్వులో కరిగే విటమిన్లు మరియు ఇతర ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. ఈ పోషకాలు ఆరోగ్యకరమైన కణాల పనితీరును నిర్వహించడం, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం మరియు పోషకాల శోషణకు సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మన ఆహారం నుండి తినదగిన నూనెలను మినహాయించడం ద్వారా, ఈ ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను మనం కోల్పోవచ్చు, ఇది మన మొత్తం శ్రేయస్సు పట్ల రాజీ పడే అవకాశం ఉంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఉండే కొవ్వు ఆమ్లాల నిర్దిష్ట కలయిక గుండె ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలనుకునే వారికి అద్భుతమైన ఎంపికగా నిలుస్తుంది. ఈ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిరోజూ ఆహారాన్ని వండడానికి రైస్ బ్రాన్ ఆయిల్‌ను ఉపయోగించమని మేము గట్టిగా సిఫార్సు చేస్తున్నాము..." అని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ (ఐసిఆర్బీఓ)-2023లో డాక్టర్ రోహిణి శర్మ, పి. హెచ్.డి-ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, కన్సల్టెంట్ ఫుడ్ టెక్నాలజిస్ట్, కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ మరియు లైఫ్ కోచ్ మాట్లాడుతూ, "రైస్ బ్రాన్ ఆయిల్ చాలా ఆరోగ్యకరమైన నూనె మరియు రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఎక్కువ మంది తెలుసుకోవాలని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ 1:1 నిష్పత్తిలో పియుఎఫ్ఏ మరియు ఎంయుఎఫ్ఏ తో సమతుల్య కొవ్వు ప్రొఫైల్‌ను కలిగి ఉందన్నారు. చాలా తక్కువ కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటుందని తెలిపారు. ఇందులో ఓరైజనాల్ , టోకోఫెరోల్ మరియు టోకోట్రినాల్స్ వంటి న్యూట్రాస్యూటికల్స్ పుష్కలంగా ఉన్నాయని, ఇవి సహజ యాంటీఆక్సిడెంట్లు అని చెప్పారు. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఉండే గామా-ఓరైజనాల్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్డిఎల్)ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ (హెచ్డిఎల్)ని పెంచుతుందన్నారు. అంతేకాకుండా , రైస్ బ్రాన్ ఆయిల్ అధిక స్మోక్ పాయింట్‌ని కలిగి ఉంటుందని, దీనిని డీప్ ఫ్రై చేయడం వంటి అధిక-ఉష్ణోగ్రత వంటలకు ఉపయోగించవచ్చునని చెప్పారు. ఇది స్థిరంగా ఉండి, అధిక ఉష్ణోగ్రతల వద్ద సైతం పోషకాలను కలిగి ఉంటుందన్నారు. ఇది భారతీయ వంటగదిలో ఆహారాన్ని వండడానికి అనువైనదన్నారు. ప్రజలు రోజువారీ వంట కోసం రైస్ బ్రాన్ ఆయిల్‌కు మారాలని, ఇది ఖచ్చితంగా ఒక ఆరోగ్యకరమైన ఎంపిక అవుతుందని మేము దీనిని సూచిస్తున్నాము అని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ పై అంతర్జాతీయ సదస్సు (ఐసిఆర్బీఓ)-2023 లో డాక్టర్ షెరిల్ సాలిస్, రిజిస్టర్డ్ డైటీషియన్ (ఆర్డీ), సర్టిఫైడ్ డయాబెటిస్ ఎడ్యుకేటర్, ఇన్సులిన్ పంప్ స్పెషలిస్ట్ మరియు ఫౌండర్- నర్చర్ హెల్త్ సొల్యూషన్స్ మాట్లాడుతూ, " రైస్ బ్రాన్‌ని ఉపయోగించమని మేము సిఫార్సు చేస్తున్నామన్నారు. ఇది భారతదేశంలోనే తయారు చేయబడుతుందనీ మరియు మన భారతీయ రుచులకు చక్కగా సరిపోతుందని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్), ఐసీఎంఆర్, డబ్ల్యూహెచ్ఓ మరియు అనేక సంస్థలు రైస్ బ్రాన్ ఆయిల్ వాడకాన్ని క్రమం తప్పకుండా ప్రోత్సహిస్తున్నాయన్నారు. క్లినికల్ ప్రాక్టీస్‌లో, మధుమేహం మరియు గుండె జబ్బులతో బాధపడుతున్న చాలా మంది యువకులను మనం చూస్తున్నామనీ.మ, రైస్ బ్రాన్ ఆయిల్ అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. భారతీయుల రోజువారీ వినియోగానికి ఇది చాలా అనువైనదన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని కలిగి ఉండటానికి రైస్ బ్రాన్ ఆయిల్‌తో వండిన ఆహారాన్ని తినాలని మేము సిఫార్సు చేస్తున్నాము..." అని అన్నారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్, సేల్స్ మార్కెటింగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ , "ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్" కేవలం వంటకు అవసరమైనదే కాకుండా, ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులకు విశ్వసనీయ మిత్రుడిగా మారిందన్నారు. ఉత్పత్తి యొక్క శ్రేష్ఠతకు మించి, తమ ఫ్రీడమ్ బ్రాండ్ అందులోని పోషక విలువలు మరియు సహజ యాంటీఆక్సిడెంట్‌లను సంరక్షించడానికి నూనెను నిశితంగా పరిశీలించి ఉత్పత్తి చేస్తుందన్నారు. 10000ం పిపిఎం ఒరిజానాల్, టోకోఫెరోల్ మరియు టోకోట్రియనాల్ లతో కూడిన రైస్ బ్రాన్ ఆయిల్స్ యొక్క సంభావ్య ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు పూర్తిగా పొందడానికి అంకితమై నిర్ధారిస్తుందన్నారు. తమ నూనె లోని సహజంగా ఉండే యాంటీఆక్సిడెంట్‌లు, చెడు కొలెస్ట్రాల్ (ఎల్డిఎల్) తగ్గించడంలో మరియు మంచి కొలెస్ట్రాల్ (హెచ్డిఎల్) నిర్వహించడంలో సహాయపడతాయన్నారు. విలువైన జ్ఞానం మరియు వనరులను అందించడం ద్వారా, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి, ప్రజలు నియంత్రణతో సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. "ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్" వంటి సరైన వంట నూనెను తమ వంటకు ఉపయోగించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలనీ, తగినంత విశ్రాంతి తీసుకోవడం ద్వారా మరింత శక్తివంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.




నినాదం అవని
www.ninadam.co.in

# కథలు మార్చగలవు



రచయిత్రి, ఫొటోగ్రాఫర్ అయిన కరిష్మా మెహతా హ్యూమన్స్ ఆఫ్ బాంబే వెబ్‌సైట్ వ్యవస్థాపకురాలు, నిర్వాహకురాలు. హృదయాలను కదిలించే ప్రత్యేకమైన కథా విధానం ద్వారా ప్రజాదరణ పొందిన రచయిత్రి. ముంబై వాసి కరిష్మా మెహతా కాలక్షేపంగా కాకుండా సామాజిక బాధ్యతనూ తన కథనాల ద్వారా పంచుకుంటూ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆమె ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై డిజిటల్ రంగంలో తనను తాను ఆవిష్కరించుకోవడం, లక్షలమందికి చేరువైన తీరుతో సహా తన కథనంతటినీ పంచుకున్నారు. దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభించిన ఫేస్ బుక్ పేజీ 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' కరిష్మా మెహతాకి ఎంతో పేరు తెచ్చిపెట్టింది. ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించినప్పుడు ఆమె వయసు కేవలం 21 ఏళ్లు. ఇప్పుడు విస్తృతమైన ప్లాట్‌ఫారమ్‌గా పరిణామం చెందింది. సామాన్యుల నుంచి ఉన్నతస్థాయి వ్యక్తుల వరకు ముంబై నివాసితుల కథనాలను వెలుగులోకి తెచ్చింది. అందుకోసం ఆమె పడిన కష్టం సామాన్యమైనది కాదు. సంపన్న వర్గంలో పుట్టినా తనకున్న ఆసక్తితో సామాన్యులలో తిరిగి, ఫొటోలతో వారి కథనాలను ప్రజలకు అందిస్తూ వచ్చింది. మొదట్లో ఇద్దరు టెక్నికల్ వ్యక్తులతో కలిసి ప్రారంభించిన ఈ పని మెహతాను నేడు మిలియన్ల మందికి చేరువ చేసింది. దేశంలోని ఇతర ప్రాంతాలలో పలువురు ఆమె వెబ్‌సైట్‌కి ఫ్రీలాన్సర్లుగా ఉండేలా చేసింది. కిందటేడాది 'హౌ ది హెల్ డిడ్ దూ ఇట్' అనే యూట్యూబ్ వెబ్ సిరీస్ ద్వారా వ్యాపారవేత్తలు, ప్రముఖులు, ఇతర నిష్ణాతులైన వ్యక్తుల ఇంటర్వ్యూల ద్వారా తనలో ఉన్న మరో ప్రతిభను పరిచయం చేసింది. రైటర్‌గా, ఫొటోగ్రాఫర్‌గా, ప్రెజెంటర్‌గా రాణిస్తున్న కరిష్మా మాట్లాడుతూ చేయూతగా మారడం సంతోషం... "కష్టంలో ఉన్న వ్యక్తులను గుర్తించడం, కలుసుకోవడం, మాట్లాడటం ప్రతిరోజూ జరుగుతుంటుంది. వారి కథను ఐదు వందల పదాల్లో మా పోర్టల్ ద్వారా తెలియజేయడం మాత్రమే కాదు ఏళ్లుగా జరుగుతోంది... అవసరమైన వారికి డబ్బు సేకరించి వారు తమ కష్టమైన పరిస్థితి నుండి బయట పడటానికి సహాయం చేయడం సంతోషంగా ఉంటుంది.

### ప్రతి వ్యక్తీ ప్రత్యేకమే!

'ఏ కలా సాధించలేనంత పెద్దది కాదు' అని చెప్పే కరిష్మా జీవితంలో చేయాల్సినవి ఎన్నో ఉన్నాయని భావించే వ్యక్తి. యూనివర్శిటీ ఆఫ్ నాటింగ్‌హామ్ నుండి బిజినెస్ అండ్ ఎకనామిక్స్‌లో డిగ్రీ పట్టా పొందిన కరిష్మా ఎప్పుడూ వ్యాపార వ్యూహాలను రూపొందిస్తూ ఉండేది. కెనడాలో డిగ్రీ పూర్తయిన ఆరు నెలల తర్వాత హ్యూమన్స్ ఆఫ్ న్యూయార్క్ నుంచి స్ఫూర్తి పొంది ముంబైలోని వ్యక్తుల కథలు, వారి జీవితాలను పరిచయం చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ఏర్పాటు చేసింది. వివాదాలను, సవాళ్లను స్వీకరించింది. అయినా, తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూ సమాజంలో తన ఉనికిని, బాధ్యతనూ సమానంగా నిలబెట్టుకుంటున్నానని తన మాటలు, చేతల ద్వారా నిరూపిస్తున్న కరిష్మా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. - నిర్మలారెడ్డి

నినాదం మార్కెట్

## 4,358 సెల్టోస్ కార్లను రీకాల్ చేస్తున్న కియా మోటార్స్.. ఎందుకంటే..?!




దక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా తన సెల్టోస్ ఎస్‌యూవీ కార్లు 4,358 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. సీవీటీ వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. సీవీటీ వర్షన్ 'ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌లో ఎర్రర్' ఉన్నట్లు గుర్తించింది. దీన్ని మార్చేందుకు రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. గతేడాది ఫిబ్రవరి 28 నుంచి జూలై 13 మధ్య తయారైన సీవీటీ వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నామని వివరించింది. వీటిని స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నామని, ఉచితంగా ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్' రీప్లేస్ చేస్తామని తెలిపింది. 15 హై-సేఫ్టీ ఫీచర్లు, 17 మోస్ట్ ఎవాల్వ్‌డ్ లెవెల్ 2-అడాస్ అటానమస్ ఫీచర్లతోపాటు 32 సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి. డ్యుయల్ స్క్రీన్ పనోరమిక్ డిస్ ప్లే విత్ 26.04 సీఎం ఫుల్ డిజిటల్ క్లస్టర్, 26.03 సీఎం హెచ్డీ టచ్ స్క్రీన్ నేవిగేషన్, డ్యుయల్ జోన్ ఫుల్లీ ఆటోమేటిక్ ఎయిర్ కండీషనర్, ఆర్17 43.66 క్రిస్టల్ కట్ అల్లాయ్ వీల్స్ తదితర ఫీచర్లు ఉన్నాయి. డ్యుయల్ పేన్ పనోరమిక్ సన్ రూఫ్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ ఫీచర్లు జత కలిశాయి.

## రవీంద్రన్ తొలగింపు కోసం ఎన్సీఎల్టీ ముందుకు ఇన్వెస్టర్లు..!

ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న ఎడ్ టెక్ స్టార్టప్ బైజూ'స్ లోని నలుగురు ఇన్వెస్టర్ల గ్రూప్.. బెంగళూరులోని నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ)లో శుక్రవారం పిటిషన్ దాఖలు చేసింది. కంపెనీలో వేధింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని బైజూ'స్ యాజమాన్యానికి వ్యతిరేకంగా బెంగళూరు ఎన్సీఎల్టీ బెంచ్ ముందు ఈ పిటిషన్ దాఖలు చేసింది. శుక్రవారం (ఫిబ్రవరి 23)న కంపెనీ అసాధారణ వార్షిక బోర్డు జరుగుతున్న రోజే ఎన్సీఎల్టీని ఇన్వెస్టర్ల గ్రూప్ ఆశ్రయించడం ప్రాధాన్యం సంతరించుకున్నది.కంపెనీ ఫౌండర్, సీఈఓ బైజూ రవీంద్రన్ సహా కంపెనీ బోర్డు సభ్యులను తొలగించి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశాయి. కంపెనీ ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ అడిట్ చేపట్టాలని కోరాయి. ఎన్సీఎల్టీలో బైజూస్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తమకు తెలియదని, కానీ, ఒకవేళ ఇన్వెస్టర్లు పిటిషన్ దాఖలు చేస్తే చట్టపరంగా స్పందిస్తామని బైజూ'స్ వెల్లడించింది. వదంతులపై స్పందించబోమని పేర్కొంది.

## భారత్ మార్కెట్లోకి ఎకోఫైబర్ లెదర్ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా టెక్ కంపెనీ వివో భారత్ మార్కెట్లో తన వివో వై200ఈ 5జీ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. బ్యాక్ ప్యానెల్‌పై ఎకోఫైబర్ లెదర్ ఫినిష్ విత్ యాంటీ స్టెయిన్ కోటింగ్ తో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. ఐపీ5ఎక్స్ డస్ట్ రెసిస్టెన్స్, ఐపీఎక్స్4 వాటర్ రెసిస్టెన్స్ రేటింగ్ తో వస్తున్న ఈ ఫోన్ స్టెయిన్, స్క్రాచ్, డెయిలీ యూవీ ఏజింగ్, వేర్ రెసిస్టెన్స్, డెయిలీ స్వేట్ కొరోషన్ రెసిస్టెన్స్ కెపాసిటీ కలిగి ఉంటుంది. వివో వై200 5జీ అప్‌డేటెడ్ వర్షన్‌గా వివో వై200ఈ 5జీ ఫోన్ వస్తున్నది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 1 ఎస్వోసీ చిప్ సెట్ తో గత అక్టోబర్‌లో వివో వై200 5జీ ఫోన్ ఆవిష్కరించారు. ఇప్పుడు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తోంది వివో వై200ఈ 5జీ. దీని ధర రూ.19,999 నుంచి ప్రారంభం అవుతుంది. వివో వై200ఈ 5జీ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 స్టోరేజీ వేరియంట్ రూ.20,999లకు అందుబాటులో ఉంటుంది. బ్లాక్ డైమండ్, సాఫ్రాన్ ఆరెంజ్ రంగుల్లో లభిస్తుంది. వివో ఇండియా, ఈ-కామర్స్ వెబ్ సైట్, ఆఫ్ లైన్ స్టోర్లలో ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. ఈ నెల 27 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో వై200ఈ 5జీ ఫోన్ 6.67 అంగుళాల ఆల్ట్రా విజన్ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఫుల్ హెచ్ డీ ం రిజొల్యూషన్, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 394 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ, 1200 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, ఇన్ స్క్రీన్ ఫింగర్ ప్రింట్ స్కానర్, డ్యుయల్ స్పీకర్లు కలిగి ఉంటుంది. ఎల్ఈడీ ఫ్లాష్ లైట్‌తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తున్నదీ వివో వై200ఈ 5జీ ఫోన్. 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా, 2-మెగా పిక్సెల్ బొకెహ్ లెన్స్ అండ్ ఫ్లికర్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెల్ఫీలూ, వీడియోకాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ -14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 6జీబీ ర్యామ్ విత్ గల వేరియంట్ ఫోన్ లో వర్చువల్ గా మరో 8 జీబీ ర్యామ్ లభిస్తుంది. 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ లో మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. 44 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. డ్యుయల్ సిమ్ 5జీ, వై-ఫై 802ఏసీ, బ్లూటూత్ 5.0, జీపీఎస్, యూఎస్బీ-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.



## కీలక మైలురాయి దాటేసిన జియో ఫైనాన్సియల్.. అదేమిటంటే..?!




రిలయన్స్ అనుబంధ సంస్థ జియో ఫైనాన్సియల్ సర్వీసెస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ శుక్రవారం రూ.2 లక్షల కోట్ల మార్కును అధిగమించింది. జియో ఫైనాన్సియల్ షేర్లు శుక్రవారం వరుసగా ఐదో రోజు దూసుకెళ్లాయి. ఇంట్రాడే ట్రేడింగ్ లో ఒకానొక దశలో సంస్థ స్టాక్ విలువ 10 శాతానికి పైగా పెరిగి రూ.347 లతో జీవిత కాల గరిష్ట స్థాయిని తాకింది. ఈ ఏడాది జియో ఫైనాన్సియల్ సంస్థ తన ఇన్వెస్టర్లకు 41 శాతం రిటర్న్స్ అందించింది. ఈ వారం షేర్ విలువ 17 శాతం పెరిగింది. మరోవైపు జియో ఫైనాన్సియల్ పేరెంట్ సంస్థ రిలయన్స్ స్టాక్ కూడా శుక్రవారం దూసుకెళ్లింది. ట్రేడింగ్'లో 0.60శాతం పెరిగి రూ.2,988 వద్ద గరిష్ట రికార్డు నమోదు చేసింది. దీంతో రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20.14 లక్షల కోట్ల మార్కును దాటేసింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో 13 కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2 లక్షల కోట్లు కలిగి ఉన్నాయి. వాటిల్లో రిలయన్స్ రూ.20.14 లక్షల కోట్లతో మొదటి స్థానంలో నిలవగా, టీసీఎస్ రూ.14.78 లక్షల కోట్లు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రూ.10.78 లక్షల కోట్లతో కొనసాగు తున్నాయి.

## ఎస్బీఐ, ఐసీఐసీఐ బ్యాంకు స్టాక్ లను డౌన్‌గ్రేడ్ చేసిన గోల్డ్‌మన్ సాచ్స్..

గోల్డ్‌మన్ సాచ్స్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్‌లను డౌన్‌గ్రేడ్ చేసింది. ఎందుకంటే ఫైనాన్షియల్ సెక్టార్ కంపెనీలకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. అయితే ఇది బజాజ్ ఫైనాన్స్‌ని అప్‌గ్రేడ్ చేసింది. %ఎణఖీజ% బ్యాంక్‌లో కొనుగోలును రేటింగ్ ఇచ్చింది. ఆర్థిక రంగ ఆదాయాలు మున్ముందు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, తద్వారా తమ కవరేజ్ విశ్వంలో ఉన్న కంపెనీల ఆదాయాల అంచనాలను 26 కంటే సగటున 5 శాతం తగ్గే అవకాశం ఉన్నట్లు గోల్డ్‌మన్ సాచ్ విశ్లేషకులు తెలిపారు. గోల్డిలాక్స్ కాలం అంటే బలమైన వృద్ధి %డ% బలమైన కనిపించే లాభదాయకత అనే సామెత ఆర్థిక రంగానికి సమీప కాలంలో ముగిసిందని మరియు ఎదురుగాలులు పెరుగుతున్నాయని గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న వినియోగదారుల పరపతిపై పెరుగుతున్న ఆందోళనలు, ముఖ్యంగా అసురక్షిత రుణాలు (రంగంలో %వి%127 బిలియన్ల రుణ పుస్తకం) అధిక క్రెడిట్ ఖర్చులకు దారితీసే సంభావ్య ఆస్తి నాణ్యత సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అందువల్ల వారు వినియోగదారుల రిటైల్ కంటే వాణిజ్య రిటైల్‌ను ఇష్టపడతారని, ఇది వేగంగా వృద్ధి చెందుతుందని అంచనా వేసినట్లు వివరించింది. పెరిగిన వేతన ద్రవ్యోల్బణం కారణంగా నిర్వహణ ఖర్చులపై ఒత్తిడి అలాగే భవిష్యత్ డిపాజిట్ వృద్ధికి పంపిణీ నెట్‌వర్క్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించింది. గోల్డ్‌మన్ సాచ్ ప్రకారం ఫైనాన్షియల్ కంపెనీలకు ఇక్కడి నుండి మోడరేట్ అవుతుందని భావిస్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్ రేటింగ్‌లను కొనుగోలు నుంచి న్యూట్రల్‌కు యెస్ బ్యాంక్ రేటింగ్‌లను న్యూట్రల్ నుంచి విక్రయించడానికి తగ్గించింది. గోల్డ్‌మన్ సాచ్స్ ఎస్‌బిఐకి 4% నష్టాన్ని, ఐసిఐసిఐ బ్యాంక్‌కు 3% నష్టం ఉంటుందని అంచనా వేసింది. యెస్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషకులు 37% నష్టాన్ని చూస్తున్నారు. బజాజ్ ఫైనాన్స్‌ను అమ్మకం నుంచి న్యూట్రల్‌కు అప్‌గ్రేడ్ చేసింది.బ్యాంక్‌లో 33% అప్‌సైడ్‌ను ఆశించి కొనుగోలు రేటింగ్ ఇచ్చారు.



## నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆరో వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
నూతన కమిషనర్ కు ఆరో వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్ష లు తెలిపారు. ఈ మేరకు సుల్తానాబాద్ మున్సి పల్ కమిషనర్ గా కట్ల వేణు మాధవ్ కరీంనగర్ కొత్తపల్లి నుండి బదిలీపై వచ్చిన వారిని ఆరవ వార్డు కౌన్సిలర్ ఊట్ల వర ప్రదీప్, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు న్యాతరి దే వేందర్ కుమార్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



## సమ్మక్కకు ముదిరాజ్ సంఘం 50వేల విరాళం




**ధర్మారం ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలో ఈనెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ధర్మారం ముదిరాజ్ సంఘం 50 వేల రూపాయల విరాళాన్ని సంఘం అధ్యక్షులు మెడవేణి తిరుపతి ఉపాధ్యక్షుడు వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఈరోజు విరాళంగా కమిటీ చైర్మన్ మెడ వేని తిరుపతికి, అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఓరం చిరంజీవి , నూనె సత్యనారాయణ నూనె శ్రీనివాస్ , దేవి రాజలింగయ్య జనార్ధన్ కాడె సూర్యనారాయణ కరేటి వేణు కాంపెల్లి రాజేశం మొద్దు శ్రీను ఎండి అస్రాఫ్ గడ్డం మోహన్ దేవి లావణ్య పాలకుర్తి రేణుక దేవి అఖిల్ ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లాస్య నందితకు నివాళి




**జగిత్యాల ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత (మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు) ఓ ఆర్ ఆర్ పై రోడ్డు ప్రమాదంలో మరణించగా, శుక్రవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ లు పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె పిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల మన్నలను పొందిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందాం, పట్టణ ఉపాధ్యక్షులు ఓల్లెం మల్లేశం, దుమల రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లలితమాత ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు



**జగిత్యాల,ఫిబ్రవరి23(నినాదం న్యూస్):**
జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర లలితా మాతఆలయంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పాలేపు అజయ్ శర్మ జీవన్ రెడ్డి గోత్ర నామాధులతో అర్చనచేసి ఆశీర్వదించారు. అనంతరం అలయ పక్షన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సన్మానించారు. అలాగే పొలాసలోని వేయి లింగాల ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, కటారి చంద్ర శేఖర్ రావు, బండ శంకర్, సత్తయ్య పాల్గొన్నారు.

## యువరైతు శోభ కరణ్ సింగ్ ను కాల్చి చంపడం దారుణమైన చర్య



మంథని ఫిబ్రవరి 23( నినాదం న్యూస్)
కేంద్ర బిజెపి హర్యానా ప్రభుత్వాలు యువరైతు శోభ కరణ్ సింగ్ ను పంజాబ్ సరిహద్దుల్లో పోలీసులు అతికిరాతకంగా కాల్చి చంపడం దారుణమైన చర్య అని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బూడిద గణేష్ అన్నారు. సంఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు బ్లాక్ డే పాటించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంథనిలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై గత కొంతకాలంగా పంజాబ్ హర్యానా రాష్ట్రాల్లో రైతులు శాంతియుతంగా ఆందోళన పోరాటాలు చేస్తున్నారని అయన తెలిపారు .21న పంజాబ్ హర్యానా సరిహద్దుల్లో యువరైతు శోభకరన్ సింగ్ ను అక్కడి పోలీసులు కాల్చి చంపారని ఈ సంఘటనను రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు హొంమంతులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు మేధావులు రైతులు యువకులు ఈ యొక్క సంఘటనను ఖండించాలని కోరారు. అమరుడైన శోభ కరణ్ సింగ్ స్పూర్తితో బిజెపి విధానాలపై పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిప్పకుర్తి చందు మల్లేష్ అగ్గిమల్ల సతీష్ దామర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
వన దేవతల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజక వ ర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అని పెద్దప ల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమ్మక్క సారలమ్మ దేవతలను కోరారు. ఈ మేర కు సుల్తానాబాద్ మండలంలోని మినీ మేడారం నీరుకుల్ల శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించు కొని తన ఎత్తు బంగారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్ఞ న్న సమర్పించారు. అలాగే తొగర్రాయి గ్రామంలో జరుగు తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్బంగా ఆలయల్లో ప్ర త్యేక పూజలు నిర్వ హించి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని తన ఎత్తు బంగారం (బెల్లం)ను ఆ వన దేవతలకు మొక్కులు గా చె ల్లించికోని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యా లతో సుఖసం తోషాలతో ఉండాలని రైతులు పా డిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ చర్లపల్లి నరసయ్య, వీ రస్వామి,ఈవో ముద్ద సాని సాయి శంకర్, కాం గ్రెస్ శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్,దామోదర్ రావు,సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,చిలుక సతీ ష్,వేగోళం అబ్బయ్య గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,కుమార్ కిషోర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిదులు, గ్రామాల ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.





# శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయి

**-ఎంపీపీ కొండ శంకర్**

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
మంథని మండలం చిల్లపల్లి గ్రామం లో శుక్రవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షలు మంజూరీ చేయించిగా సి సి రోడ్డు ఆరికేండ్ల శేకర్ గౌడ్ ఇంటినుండి బందారి రాములు 5 లక్షలు సి సి నిర్మాణ పనులు ఎంపీపీ కొండా శంకర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా అని వారు తెలిపారు. శ్రీధర్ బాబు కృషి వల్ల గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం అని వారు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుమ్మడి సత్యవతి రాజయ్య, పూదరి లక్ష్మీ లచ్చయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరె సతీష్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుత పోచం వేల్పుల రాజయ్య ఆరె బీరయ్య గుమ్మడి రాజయ్య ఆరె పర్వతాలు బండారు రాములు ఆరె కుమార్ ఆరె సాయికుమార్ పేల్పుల నరేష్ కొంగండి సతీష్ కొంగండి మోహన్ కాలి కిషోర్ శేఖర్ గౌడ్ ఉమ్మల రాజయ్యలు పాల్గొన్నారు



# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి





**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ మంథని మండలం గుంజపడుగులో గ్రామ పంచాయతీలో పౌర పఠన మందిరం (లైబ్రరీ) ను ఎంపీపీ కొండా శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ జీవన విధానాన్ని విద్య మారుస్తుందని, కుటుంబం లో ఒక సభ్యుడు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకుంటే, సమాజంలో చాలా మందికి స్పూర్తి అవుతాడని, తమ కుటుంబం సైతం విద్యపై శ్రద్ధ పెట్టిన కారణంగా మంచి స్థితిలో ఉందని అమే తెలిపారు. ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ చదువుకునేందుకు వీలుగా సమానమైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని వారు సూచించారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ జిల్లా గ్రంధాలయ సెక్రటరీ %ఎ.శ్రీ.జూ.శీ ఎ.జూ.శీ% ఎంపీటీసీ ఉదరి లక్ష్మీ లచ్చన్న గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత అధికారులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తి వన దేవతలను దర్శించుకున్న నగర మేయర్ సునీల్ రావు

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో గల వన దేవతల జాతర అంగరంగ వైభవంగా సాగింది. గత రెండు రోజులుగా సాగుతున్న సమ్మక్క సారలమ్మల జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజు నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు 18,19 డివిజన్ పరిదిలో గల సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించారు. అమ్మవార్ల గద్దెలను అపర్ణ సునీల్ రావు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎత్తు బంగారం బుట్టలతో అమ్మవార్ల గద్దెలకు చేరుకొని తల్లి పిల్లకు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించారు. వన దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,రెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే చరిత్ర కలిగిన గిరిజన వీరవనితల జాతర అన్నారు. పోరాట పటిమను కలిగి తెలంగాణ రాష్ట్రం లో వన దేవతలుగా వెలిసారని చరిత్రను గుర్తు చేశారు. రేకుర్తి నగరపాలక సంస్థ పరిదిలో గల వన దేవతల జాతర కు భక్తుల కోసం ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం చాలా మంది భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. అమ్మవార్ల ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

**మంథని ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్)**
మంథని పట్టణంలో బిజెపి పార్టీ ఆఫీస్ లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ రావుల రాంనాథ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రేపు పెద్దపల్లి జిల్లా రామగుండం, మంథని నియోజకవర్గలలో ప్రారంభం మవుతున్న విజయసంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు, ఈ యాత్ర లో ముఖ్య అతిధులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొంటారు, మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, గల్లీ లో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీ లో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారు, సాధ్యం కాని హామీలు, జుట మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వెతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణ ఇకా ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానలతో సంచలన విజయం సాధిస్తుందని, అన్నారు...అసెంబ్లీ కన్వినర్ మల్కామోహన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండాపాక సత్యప్రకాష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, బి ఎస్ ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండల ఇంచార్జ్ మట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్కను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**ధర్మారం ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రమాదం జరిగిన తర్వాత కోలుకొని, తొలిసారి నియోజకవర్గంలో ఈరోజు ధర్మారం మండల కేంద్రంలో ఉన్న సమ్మకసారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ కన్వీనర్ మెడవేణి తిరుపతి దేవి జనార్ధన్ కాడె న ా ర్య న ా ర ా య ు ణ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

**సిర్పూర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన లెండుగురి కృష్ణ (38) శుక్రవారం ఉదయం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు లెండుగురి కృష్ణ మద్యానికి బానిసై మతిస్థిమితం లేక తిరుగుతున్నాడని, శుక్రవారం ఉదయం రాళ్ల పేట్ -కాఘజ్ నగర్ రైల్వే స్టేషన్ల మధ్య వంజరి గ్రామ సమీపంలో మంచిర్యాల నుంచి బల్లార్షా వైపు వెళ్లే గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని భార్య లెండుగురి శ్యామలకు అప్పగించి నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కె. సురేష్ గౌడ్ తెలిపారు.

## 17 పార్లమెంట్ స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుంది



**సిర్పూర్, ఫిబ్రవరి 23(నినాదం న్యూస్):**
భారతదేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించిన భాజపా విజయ సంకల్ప యాత్రలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికలు మన దేశ భవిష్యత్తు, మన పిల్లల భవిషత్తు, మన కుటుంబ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బీజేపీ తోనే మోడీ ఆధ్వర్యంలో దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కెసీఆర్ పదేళ్లలో చేయని స్కాం లేదని, అన్ని వ్యవస్థల్ని నాశనం చేసి కేసిఆర్ ఇంటికి పరిమితమైందన్నారు. ఒక్క ఎంపీ సీటు కూడా రాదని, భారాసకు ఓటేస్తే నాలిలో వేసినట్టే అన్నారు. కాంగ్రెస్ పార్టీ యే గ్యారంటి లేని పార్టీ అని, కర్ణాటకలో హామీల అమలు జరగడం లేదని, మన రాష్ట్రంలో కూడా గ్యారంటీల అమలుకు గ్యారంటీ లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు. ఉచిత బస్సు తో ఉపయోగం సున్నా అన్నారు. మద్యం అమ్మకాలతోనే కేసీఅర్ రాష్ట్రం నడిపారని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే చేస్తోందన్నారు. ఉద్యమకారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని,అవినీతి రోగం కాంగ్రెస్ కు ఉందన్నారు. కేంద్రంలోకాంగ్రెస్ అధికారంలోకి రాదని,మళ్లీ బీజేపీ అధికారంలోకి రాబోతోందని, ఈ సారి 400 సీట్లకు పైగా సాధించబోతున్నామని కిషన్ రెడ్డి జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ సోయం బాబురావు, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపెల్లి శ్రీనివాస్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపికె అధిక సీట్లు వస్తాయి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్):**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ అత్యధిక సీట్లు బిజెపికే వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బిజెపి విజయ సంకల్ప్ బస్ యాత్ర శుక్రవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కి చేరుకుంది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతు కేంద్రంలో ఎ పార్టీ చేపట్టలేని ఆర్టికల్ 370,త్రిపుల్ తలాక్,అయోధ్యలో రామ మందిర్ పునః నిర్మాణం లాంటి చారిత్రాత్మక నిర్ణయాలు కేవలం మోడీ తోనే సాధ్యమయ్యాయని,ప్రజలు ఆయన పాలనకు ఆకర్షితులై ఉన్నారన్నారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో దేశ వ్యాప్తంగా బిజెపి 370సీట్లు కైవసం చేసుకోబోతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు కూడా అందులో ఉంటాడని జోష్యం చెప్పారు. మోడీ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్ళీ ఏర్పాటు కావాలంటే ప్రతి కార్యకర్త,నాయకులు ఏకతాటిపైకి వచ్చి భారీ మెజార్టీతో బిజెపి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పటేల్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగులో పట్టుకోసం జాన్వీ యత్నం

గత కొన్నేళ్లలో టాలీవుడ్ మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. దీంతో బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లు మాత్రమే కాదు.. యంగ్ హీరోయిన్లు సైతం తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏదైనా ఆఫర్ వస్తే కాదనుకుండా ఓకే చెప్పే స్తున్నారు. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎన్‌టీఆర్ సరసన నటించనున్న 'దేవర'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఈ మూవీ నుండి తన ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. 'దేవర'లో తను హీరోయిన్‌గా నటిస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి ప్రతీ ఇంటర్వ్యూలో తనకు ఈ సినిమాకు సంబంధించిన ప్రశ్నలే ఎదురవు తున్నాయి. ఇక తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలుగు నేర్చుకోవడంపై జాన్వీ స్పందించింది. దేవర' చిత్రంలో జాన్వీ కపూర్.. తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. పల్లెటూరి పిల్లగా, అచ్చమైన తెలుగమ్మాయిగా జాన్వీ ఫస్ట్ లుక్ అందరినీ ఆక ట్టుకుంది. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విశేషాలను పంచుకుంది ఈ భామ. 'నేనెప్పుడూ తెలుగు నేర్చుకోలేదు. ఆ విషయంలో ఇప్పటికీ సిగ్గుపడుతున్నాను. మామూలుగా వింటుంటే అర్థం చేసుకోగలను. కానీ మాట్లా డలేను. నేను బాధపడే విషయాల్లో అది కూడా ఒకటి. ఇలా నేర్చుకోవాలి అనే ఆలోచన నాలో చాలాకాలంగా లేదు. కానీ దేవర టీమ్ మాత్రం చాలా ఓపికగా నాకు సహాయ పడుతున్నారు. వారంతా పెద్ద స్టార్స్‌తో పనిచేస్తున్నా కూడా నా డైలాగుల విషయంలో నాకు సాయం చేయడం కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని 'దేవర' టీమ్ చేస్తున్న సాయం గురించి చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అవ్వకముందే సూర్య, రామ్ చరణ్ లాంటి స్టార్లతో కూడా జాన్వీ నటించనుందని తన తండ్రి బోనీ కపూర్.. ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూడా జాన్వీ స్పందించింది. 'మా నాన్న వెళ్లి ఏదో అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. ఆయన ఏం చెప్పారో కూడా నాకు సరిగ్గా తెలియదు. నాన్న నాతో గానీ, నిర్మాతలతో గానీ ఏమీ మాట్లా డలేదని నేను కచ్చితంగా చెప్పగలను. అప్పుడప్పుడు కేవలం షూటింగ్స్ మాత్రమే చేసుకుంటూ ఏ అనౌన్స్‌మెంట్, క్లారిటీ లాంటివి లేని ప్రపంచంలోకి వెళ్లిపోతే బాగుంటుంది అని పిస్తుంది' అని బోనీ కపూర్ ఇచ్చిన ప్రకటన గురించి వ్యాఖ్యలు చేసింది. హిందీలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో దూసుకు పోతున్న సమయంలోనే జాన్వీ కపూర్‌కు టాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అయితే తనకు టాలీవుడ్‌లో కూడా గుర్తింపు వస్తుందని ఎదురు చూస్తున్న జాన్వీకి ప్రతీసారి నిరాశే ఎదురవుతోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు ఏకంగా ఈ మూవీ రిలీజ్ ఆరు నెలలు పోస్ట్‌పోన్ అయ్యింది. దీంతో ఎన్‌టీఆర్ ఫ్యాన్స్‌తో పాటు జాన్వీ ఫ్యాన్స్ కూడా ఫీల్ అవు తున్నారు. ప్రస్తుతం జాన్వీ చేతిలో మూడు హిందీ చిత్రాలు ఉండగా.. అవన్నీ ఈ ఏడాదిలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. వాటితో పాటు 'దేవర' కూడా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.




## మళ్లీ వేగం పుంజుకున్న
# గేమ్ ఛేంజర్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానా యకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మి స్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగు తున్నది. 'ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనా లేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవే గంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తునట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగ నుంది. ఓ సాధారణ యువకుడు అసా ధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతు న్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకు లుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు.



# మా సినిమాకు పిల్లా బచ్చాలు రావద్దు

ఎ సర్టిఫికెట్‌ను ప్రమోట్ చేస్తున్న తంత్ర

ఏ దర్శకనిర్మాత అయినా.. తమ సినిమా అందరూ చూడాలని కోరుకుంటారు. కానీ.. ఈ దర్శకనిర్మాతలు ముందే వార్నింగ్ ఇస్తున్నారు. కారణం.. ఈ సినిమాకు వచ్చిన సెన్సార్ సర్టిఫికేట్ అలాంటిది మరి. తమ సినిమాకి ఎ సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ వెరైటీగా రియాక్ట్ అయ్యింది. మా సినిమాకి పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'ఎ ని పెద్దగా హైలైట్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది. నిజానికి ఇదొక సరికొత్త క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ అని చెప్పుకోవాలి. అలానే తమ సినిమా మంచి హర్రర్ ఎలిమెంట్స్‌తో థ్రిల్ చేస్తుందని కాన్ఫిడెంట్‌గా ఉన్న మేకర్స్.. చిన్నపిల్లలు రావద్దని వారిస్తూ.. వార్నింగ్ ఇస్తున్నారు. ఈ ప్రమోషనల్ స్ట్రాటజీ నిజంగానే మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఈ వార్నింగ్.. అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తుంది. ఇప్పటికే రిలీజైన చిత్ర టీజర్, సాంగ్స్ మంచి స్పందన రాబట్టుకోగా.. తాజాగా మేకర్స్ వదిలిన వార్నింగ్ పోస్టర్ మరింతగా.. ఈ సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ అనన్య నాగళ్ల పలెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలకి గురైన బాధితు రాలిగా టీజర్‌లో కనపడితే.. 'ధీరే ధీరే' సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుల్ని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకి జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణకానున్నాడు. వీరే కాకుండా 'మర్యాదరామన్న' ఫేం సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ఈ హార్డ్‌హిట్టింగ్ హర్రర్ డ్రామాకి తమదైన గాఢతని తీసుకొచ్చారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలు పుతున్నారు. మారుమూల శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్‌డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని 'తంత్ర'తో సాధించారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా ట్రైలర్‌ని త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవి చైతన్య తెలిపారు.

# మంచి పాత్రలు వస్తే మళ్లీ నటిస్తా

## మన్మథుడు హీరోయిన్ అన్షు

తాగితే కదా నచ్చుతుందో లేదో తెలిసేది'... ఈ డైలాగ్ వినగానే 'మన్మథుడు' చిత్రం ఎలాగైతే గుర్తొస్తుందో అమాయకంగా ఆ డైలాగ్ చెప్పిన అన్షు కూడా అంతే గుర్తొస్తుంది. మన్మథుడు చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన ఈ బ్యూటీ ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' చిత్రంలో నటించింది. తమిళంలో రెండు చిత్రాల్లో గెస్ట్ అపీయరెన్స్ లో కనిపించి మెప్పించింది. హీరోయిన్ గా నటించించి రెండు చిత్రాల్లోనే అయినా యువత మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుని స్థిరపడిరది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. తాజాగా ఓ తెలుగు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సడెన్ గా సినిమాలు ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో కారణాలను చెప్పింది. 'ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగి



నప్పటికీ.. మా పూర్వీకులు భారతీయులే. 16 ఏళ్ల వయసులో ఇండియా వచ్చాను. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చింది, దీంతో నా కల నిజమైనట్టు అనిపించింది. అయితే సినిమాల్లో యాక్టివ్ కావాలనుకున్నా. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలనుకున్నా. కానీ మంచి అవకాశాలు రావడంతో సినిమాల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు వున్నాయి. కానీ అప్పుడు నాన్నే నా వెంట ఉండేవారు. ఎక్కడికి వెళ్లాలన్నా నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేది. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లోనూ సెకెండ్ హీరోయిన్ గానే చేశా. రెంటింటిలోనూ నా పాత్ర చనిపోతుంది. ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో అలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ఆ తరహా పాత్రలు చేయడం కన్నా ఖాళీగా ఉంటే బెటర్ అనిపించి సినిమాల్ని వదిలేశా' అని అన్నారు. ప్రస్తుతం తనకు నచ్చే క్యారెక్టర్ ఆఫర్ చేస్తే మళ్లీ సినిమాల్లో నటిస్తా అని ఆమె తెలిపారు.

# కథా,కథనంలో బలం లేని సుందరం మాస్టారు చిత్రం

ఏ సినిమా కయినా కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. అప్పుడు చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రముఖ నటుడు రవితేజ నిర్మాణ సంస్థను ప్రారంభించి కొత్తవాళ్ళకి ప్రోత్సాహం ఇస్తూ, చిన్న సినిమా లను తీస్తున్నారు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' అనే సినిమాతో కళ్యాణ్ సంతోష్ అనే కొత్త దర్శ కుడిని పరిచయం చేశారు. హాస్య నటుడిగా పలు చిత్రాలలో నటించిన హర్ష చెముడు ఈ సినిమాతో కథానాయకుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు, దివ్య శ్రీపాద కథానాయ కురాలు. సుందరం (హర్షవర్ధన్) ఒక ప్రభుత్వ కళాశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతనికి కట్నం మీద ఆశ ఎక్కువ, అందుకని ఎవరు ఎక్కువ కట్నం ఇస్తారా అని పెళ్లి ప్రయత్నాల్లో ఉంటాడు. ఆ ప్రాంత ఎమ్మెల్యే (హర్షవర్ధన్)కి మిరియాలమెట్ట గ్రామం నుండి తమ వూరికి ఒక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని పంపించమని లేఖ వస్తుంది. మిరియాల మెట్ట




అనే గ్రామ ప్రజలు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటారు, ఆ గ్రామంలోకి బయట వాళ్ళకి కూడా ప్రవేశం లేదు. కానీ ఆ గ్రామంలో ఒక విలువైన వస్తువు ఏదో ఉందని, ఆ వస్తువుని కనిపెట్టి ఆ గ్రామాన్ని తన నియోజ కవర్గంలో కలిపేయాలని ఎమ్మెల్యే సుందరాన్ని కోరతాడు. దానితో తనకి పేరొస్తుందని, సుందరాన్ని డిఈఓ గా ప్రమోషన్ కూడా ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇస్తాడు. ప్రొమోషన్ వస్తే కట్నంగా ఇంకా ఎక్కువ డబ్బు రాబట్ట వచ్చు అని సుందరం కూడా ఆ గ్రామానికి వెళ్ళ డానికి ఒప్పుకుంటాడు. సుందరం ఇంగ్లీష్ టీచర్ గా మిరియాల మెట్ట గ్రామంలో అడుగుపెడ తాడు. కానీ అతనికి ఆశ్చర్యంగొలిపే విషయం ఏంటంటే, అక్కడ ఆ గ్రామస్థులు అందరూ సుందరం మాస్టర్ కన్నా చక్కగా ఇంగ్లీష్ మాట్లాడుతూ వుంటారు. సుందరంకి ఇంగ్లీష్ సరిగ్గా రాదనీ అతనికే ఒక పరీక్ష పెడతారు. ఆ పరీక్షలో ఫెయిలైతే ఉరితీత అని చెప్తారు. మరి ఆ పరీక్షలో సుందరం సఫలం అయ్యాడా, విఫలం అయ్యాడా, ఇంతకీ ఆ వూర్లో వున్నా విలువైన వస్తువు ఏంటి? అది సుందరం కనిపె ట్టాడా? అతనికి ప్రమోషన్ వచ్చిందా? ఇంతకీ అతని పెళ్లి సంగతి ఏమైంది? ఇవన్నీ తెలియా లంటే 'సుందరం మాస్టర్' సినిమా చూడాల్సిందే. హర్ష చెముడు కథానాయకుడిగా సినిమా అనగానే వినోదాత్మకంగా ఉంటుందని అనుకొనన్న వారికి తీవ్ర నిరాశ తప్పదు. వినో దాత్మకంగా కానీ, ఇటు ఏదైనా కథాబలం వున్న సినిమాగా కానీ తెరకెక్కించలేదు.

# మహాజాతరలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## సురక్షిత త్రాగునీరు టాయిలెట్ లో సౌకర్యం

### 354స్నాన ఘట్టాలు, మహిళా దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లు

**ములుగు :**

మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్యా స్నానాలు ఆచరించేందుకు గాను స్నాన ఘట్టాలతో పాటు షవర్ బాతులను ప్రభుత్వం నిర్మించింది. 6 కోట్ల 11 లక్షల రూపాయలు వ్యయంతో స్నాన ఘట్టాల మరమ్మత్తులు చేయడంతో పాటు నూతనంగా 354 స్నాన ఘట్టాలు నిర్మించడం, 132 మహిళల దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. జంపన వాగులో భక్తుల రక్షణార్థం 250 గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు నిరంతర త్రాగునీటి సరఫరా టాయిలెట్ల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం 13 కోట్ల యాభై లక్షలు రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది. త్రాగునీటి కోసం 6 కోట్ల రూపాయలతో 17 ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495 ప్రాంతాలను గుర్తించి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు 5 వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జన రేటర్‌లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400 టాయిలెట్లను 500 ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి కోసం 6కోట్ల రూపా యలతో 17ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495ప్రాంతాలను గుర్తించి నిరంతరా యంగా త్రాగునీరు అందించేందుకు 5వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా40జన రేటర్ లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400టాయిలెట్లను 500ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# లాస్యనందిత మృతికి మంత్రుల సంతాపం

## ఆమె మృతి తీరని లోటన్న పలువురు నేతలు

**హైదరాబాద్ :**

కంటోన్మెంట్ భారాస ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సంతాపం ప్రకటించారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెదేపా అధినత చంద్రబాబునాయుడు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబసభ్యులను మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. పటాన్‌చెరు ఆస్పత్రికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. తండ్రి సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య నందిత మృతి చెందడం దురదృష్టకరం. ఆమె ముందు ఉజ్వల భవిష్యత్తు ఉండగా, విధి మరొకటి తలచింది. లాస్య నందిత కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఆమె శ్రేయోభిలాషులు, స్నేహితుల నుంచి వస్తున్న ప్రేమ, మద్దతు ఆ కుటుంబానికి బలాన్ని చేకూర్చాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఇంతలోనే ఇలాంటి షాకింగ్, దిగ్భ్రాంతికర వార్త వినాల్సి వచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741